


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 23-03-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 189 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ప్రత్యేక హోదా కోరుతూ ఏపీలో జాతీయ రహదారుల

# దిగ్బంధం

### నిరసనలు, ఆందోళనలు, ర్యాలీలతో స్తంభించిన రాకపోకలు

### ప్రత్యేక హోదా రాకుంటే ప్రాణ త్యాగానికైనా సిద్ధమే






అమరావతి/విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం ప్రత్యేక హోదా సాధన సమితి గురువారం జాతీయ రహదారుల దిగ్బంధం చేపట్టింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ నిరసన మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగనుంది. రాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహదారుల్ని దిగ్బంధించి నిరసన తెలుపుతున్నారు. తెదేపాతో పాటు, వైకాపా, జనసేన, కాంగ్రెస్, వామపక్షాలు ఈ కార్యక్రమానికి మద్దతు ప్రకటించాయి.

విశాఖపట్నం కేంద్రంగా తరువాయి 7లో

## గీతం 'వర్సిటీకి

# యుజిసి 'అటానమీ హోదా'

### కొత్త కోర్సులు, కొత్త ప్రాంగణాలపై దృష్టి

### గీతం వైస్-ఛాన్సలర్ ప్రొ. ప్రసాదరావు వెల్లడి




సాగర్‌నగర్: ఉన్నత విద్యా రంగంలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నందుకు గాను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'అటానమీ' (స్వయం ప్రతిపత్తి) హోదాను కల్పించింది. అలాగే కేటగిరి '1' విద్యా సంస్థగా గుర్తింపు ఇచ్చిందని గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు వెల్లడించారు. విశాఖలోని గీతం దూర విద్యా కేంద్రం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు కలసి వివరాలు తెలియజేశారు.

యుజిసి దేశ వ్యాప్తంగా 60 విద్యా సంస్థలకు స్వయం ప్రతిపత్తి హోదా కల్పించగా డీమ్డ్ విశ్వవిద్యాలయాలలో గీతం కేటగిరి 1 కింద ప్రతిపత్తి హోదా పొందిందని వైస్-ఛాన్సలర్ తెలిపారు. 2007 సంవత్సరంలో డీమ్డ్ విశ్వవిద్యాలయం హోదాను స్వీకరించిన గీతం విశాఖతో పాటు హైదరాబాద్, బెంగళూరులలో ప్రాంగణాలను నెలకొల్పిందని, 190 యుజి, పిజి కోర్సులను నిర్వహిస్తోందని వైస్ ఛాన్సలర్ వెల్లడించారు. గీతం నిర్వహిస్తున్న ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, మెడిసిన్, నర్సింగ్, అంతర్జాతీయ వాణిజ్యం, సైన్స్, సోషల్ సైన్స్, మేనేజ్‌మెంట్ కోర్సులలో 21 వేల మందికి పైగా విద్యార్థులు అభ్యసిస్తుండగా, దూర విద్యా విధానంలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ లెర్నింగ్ ద్వారా 80 వేల మంది విద్యార్థులు వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారని వైస్ ఛాన్సలర్ తెలిపారు. బార్క్, డిఆర్‌డిఓ, యుజి డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయో టెక్నాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి ప్రఖ్యాత సంస్థల సహకారంతో 150కి పైగా పరిశోధనా ప్రాజెక్టులు తరువాయి 2లో

# అవినీతిపరులకు పీఎంవో గస్తీకాస్తుందా

### పోలవరంపై వాడివేడి చర్చ .. సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి: పోలవరం, పీఎంవో వ్యవహారాలపైఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో వాడీవేడి చర్చ జరిగింది. ఈ చర్చలో సీఎం చేసిన పలు వ్యాఖ్యలపై భాజపా ఎమ్మెల్సీ మాధవ్ అభ్యంతరం వ్యక్తంచేశారు. పునరావాస బాధ్యత కేంద్రానిదేనన్న అంశాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలని మాధవ్ అన్నారు. పోలవరం విషయంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని చెప్పారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ పునరావాసంపై జనసేన అధినేత పవన్ ఇష్టానుసారంగా మాట్లాడుతుంటే భాజపా ఎందుకు తప్పుపట్టలేదని ప్రశ్నించారు. పోలవరంపై కుట్ర జరుగుతోందన్నారు. పీఎంవో చుట్టూ తిరిగే విజయసాయి రెడ్డి తనను బోనులో పెట్టిస్తానంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎంపీలు పీఎంను కలవొచ్చని బాబు ప్రసంగానికి మాధవ్ అడ్డుతగిలే ప్రయత్నం చేయగా..



అవినీతిపరులకు పీఎంవో గస్తీ కాస్తుందా? అని చంద్రబాబు మండిపడ్డారు. అవినీతిపరులతో పీఎంవోలో కాపురం పెట్టుకున్నా తమకేం నష్టంలేదన్నారు. అవినీతి తరువాయి 2లో

# మళ్లీ రభస..

### ఉభయ సభలూ శుక్రవారానికి వాయిదా!



దిల్లీ: రోజు మారుతున్నా లోక్‌సభ నిర్వహణ తీరు మారడం లేదు. రోజు మాదిరిగానే లోక్‌సభ ప్రారంభం కాగానే నిమిషాల వ్యవధిలోనే వాయిదా పడింది. గంట తర్వాత తిరిగి ప్రారంభమైన సభలో అన్నాడీఎంకే, తెరాస సభ్యులు ఆందోళన కొనసాగించారు. తెదేపా, వైకాపా ఇచ్చిన అవిశ్వాస తీర్మానాలపై చర్చకు సహకరించాలని స్పీకర్ కోరినా వారు వినిపించుకోలేదు. ఆ సమయంలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంతకుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని అంశాలపైనా చర్చకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. బ్యాంకింగ్ సిఆ అన్ని అంశాలపై చర్చ చేపడతామని ఆందోళన విరమించాలని కోరారు. సభ్యులు తమ స్థానాల్లో కూర్చుని సభ సజావుగా సాగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అయినప్పటికీ సభలో గందరగోళం తగ్గకపోవడంతో స్పీకర్ సుమిత్రా మహాజన్ సభను శుక్రవారానికి వాయిదా వేశారు.

# మాదాపూర్‌లో భారీ అగ్నిప్రమాదం

హైదరాబాద్: నగరంలోని మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న మూడు అగ్నిమాపక యంత్రాలు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయి. తరువాయి 2లో



## వెటర్నరీ విద్యార్థుల దీక్షకు

# జగన్ మద్దతు



విజయవాడ : లైవ్‌స్టాక్ యూనిట్లను వెటర్నరీ డిస్పెన్సరీలుగా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేస్తూ గన్నవరంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వెటర్నరీ విద్యార్థులకు వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్ మోహన్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఆయన గురువారం విద్యార్థుల సమస్యలను అడిగి తెల్సుకున్నారు. ఎన్ని వినతులు చేసిన ప్రభుత్వం తమ సమస్యలను తీర్చడం లేదంటూ విద్యార్థులు ఈ సందర్భంగా వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి ఆయనకు వినతి పత్రం తరువాయి 2లో

## నేడు రాజ్యసభ

# ఎన్నికల పోలింగ్

హైదరాబాద్: శుక్రవారం రాజ్యసభ ఎన్నికలకు పోలింగ్ జరుగనుంది. తెలంగాణలో మూడు రాజ్యసభ స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తారు. టీఆర్‌ఎస్ నుంచి సంతోష్, లింగయ్య యాదవ్, బండా ప్రకాశ్, కాంగ్రెస్ నుంచి బలరాం నాయక్ బరిలో ఉన్నారు. బీజేపీ, టీడీపీ, సీపీఎం పోలింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఇప్పటికే టీఆర్ఎస్‌కు ఎంఐఎం మద్దతు తెలిపింది.

తెలంగాణలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ అసెంబ్లీలో ఉన్న బలబలాలు చూస్తే రెండు రాజ్యసభ స్థానాలను టీఆర్ఎస్ కైవసం చేసుకునే అవకాశం ఉంది. మూడవ స్థానాన్ని టీఆర్ఎస్ మిత్రపక్షమైన ఎంఐఎం సహాయంతో గెలుచుకునే అవకాశం ఉంది.

2014లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి 21 మంది ఎమ్మెల్యేలు గెలుపొందారు. వారిలో 7 గురు పార్టీ ఫిరాయించారు. మరో ఇద్దరు సభ్యులు మృతి చెందారు. అయితే ఈ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన వారు గెలుపొందారు. ప్రస్తుతానికి కాంగ్రెస్‌కు 12 మంది సభ్యుల మద్దతు మాత్రమే ఉంది. అయితే ఈ సంఖ్యతో రాజ్యసభ సీటును కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# నిందితుడు అరెస్టు.. చోరీసొత్తు స్వాధీనం



విజయనగరం : భారీ చోరీకి సంబంధించి నిందితుడిని అరెస్టు చేసినట్లు టూటౌన్ సీఐ బివికె రాజు తెలిపారు. గురువారం టూటౌన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. దాసన్నపేటకు చెందిన చుక్కా రాజు ఈనెల 11వ తేదీన దాసన్నపేటలోని చల్లపల్లి సరస్వతి, శ్రీనివాసరావు ఇంటి తలుపులు పగులగొట్టి లోపలికి ప్రవేశించాడు. ఈ సందర్భంగా పలు బంగారు ఆభరణాలను, వెండి వస్తువులను అపహరించి పారిపోయాడు. ఈమేరకు ఫిర్యాదు అందడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా గురువారం తెల్లవారుజామున 5.30 గంటలకు టూటౌన్ ఎస్ఐ వి.అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు నిందితుడు చుక్కా రాజుని దాసన్నపేట రైతు బజారు వద్ద అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. కాగా నిందితుడు తాను దొంగలించిన ఆభరణాలను పట్టణంలోని సుంకరివీధికి చెందిన బూర కిశోర్, డెంకాడ మండలం గుణుపూరుపేటకు చెందిన గనివాడ అజిత్, జమ్మునారాయణపురానికి చెందిన కెళ్ల పైడిరాజులకు విక్రయించారని సిఐ తెలిపారు. వారి వద్ద నుంచి ఇందుకు సంబంధించి 7వేల రూపాయల నగదును, మిగిలిన కొన్ని ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

ఈ చోరీకేసులో పోయిన రెండు బంగారు గాజులు మినహా మొత్తం ఆభరణాలన్నింటినీ స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ వి.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మమార్గాన్ని చూపేది రామాయణం

విజయనగరం:ధర్మమార్గాన్ని చూపేది రామాయణమని ఆంధ్రవిశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె.పి.ఆర్ విఠల్ మూర్తి అన్నారు. శుక్రవారం సాయంత్రం విజయనగరం జిల్లా, ఎల్ కోట మండలం శ్రీరామపురం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీరామ నవమి నవరాత్రి ఉత్సవాలలో అరణ్యకాండ ప్రవచనం జరిపారు. శ్రీరాముని వనవాసం, రాక్షస సంహారం, సీతాపహరణం ఘట్టాలను హృద్యంగా వివరించారు. ప్రజలకు ధర్మాన్ని ప్రబోధించే మహత్తర కావ్యంగా రామాయణం నిలుస్తుందన్నారు. ధర్మాన్ని అనుసరించడం ఎంతో అవసరమన్నారు.ఏయూ తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు కె.మలయ వాసిని మాట్లాడుతూ రామాయణం ఉత్కృష్ట విలువలతో వ్యక్తిత్వ వికాస గ్రంథంగా నిలుస్తుందన్నారు. కార్యసాధకునికి ఉండవలసిన లక్షణాలు, పూనిక, నన్నద్ధత, ఆత్మవిశ్వాసం వంటి అనేక అంశాలను రామాయణం తెలియజేస్తుందన్నారు. పాఠశాల స్థాయి విద్యార్థులు రాయామణం, సుందర కాండలను తప్పని సరిగా తెలుసుకోవాలన్నారు. వ్యక్తి జీవనాన్ని మెరుగు పరచడానికి రామాయణం ఉపకరించే విధానాన్ని వివరించారు. అనంతరం అనకాపల్లికి చెందిన ఇంద్రగంటి కళ్యాణి పార్వతీ కళ్యాణ ఘట్టాన్ని హరికథాగానం చేశారు. అనంతరం నిర్వాహకులు ఆచార్య కె.పి.ఆర్ విఠల్ మూర్తి, మలయ వాసిని దంపతులను సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు. కార్యక్రమంలో శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ తెన్నేటి సుబ్బారావు, ఉపాధ్యక్షురాలు వడ్ల మాని కామేశ్వరమ్మ, కోశాధికారి వేదుల సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. పెద్దసంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని ప్రవచనం ఆలకించి, హరికథను తిలకించారు. అనంతరం ప్రసాద వితరణ జరిపారు.

# పోలీసు వ్యవస్థపై త్వరలో చిత్రాన్ని నిర్మిస్తాం

విజయనగరం : ప్రముఖ ఫిల్మ్ యాక్టర్, ఫిల్మ్ స్టూడియో అధినేత జోగినాయుడ (జోగి బ్రదర్స్) విజయనగరం జిల్లా ఎస్పీ జి. పాలరాజును గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పాలరాజుతో జోగినాయుడు సమావేశమయ్యారు. తాను పోలీసు వ్యవస్థ పనితీరుపై ఒక చిత్రాన్ని నిర్మించనున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ చిత్రాన్ని తీసేందుకుగాను పోలీసు వ్యవస్థ పనితీరు, పోలీసుశాఖ సామాన్య ప్రజానీకానికి అందించే సేవలు, క్రిందిస్థాయి పోలీసు వ్యవస్థ పనితీరు, కేసుల దర్యాప్తులో అవలంభించే విధి విధానాలు, క్రమశిక్షణ మొదలగు అంశాలను గురించి ఎస్పీతో జోగినాయుడు, ద్రోణా కన్సల్టెన్సీ అధినేత, ప్రముఖ వ్యక్తిత్వ వికాశ నిపుణులు సురేష్ బేతా చర్చించారు. పోలీసు వ్యవస్థ గురించి క్షేత్రస్థాయిలో ఇంకనూ పరిశీలన చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. త్వరలో తాము పోలీసులపై నిర్మించే చిత్రానికి ఇప్పటికే కథను సిద్ధం చేసుకున్నట్లు, చిత్రాన్ని నిర్మించేందుకు చర్యలను ఏప్రిల్‌మాసంలో ప్రారంభించనున్నట్లుగా జోగినాయుడు తెలియజేశారు.

జిల్లా ఎస్పీ పాలరాజును కలిసినవారిలో ద్రోణా కన్సల్టేన్సీ అధినేత సురేష్ బేతా, ఫిల్మ్ రైటర్, డైరెక్టర్ యువరాజ్ ఉన్నారు. అనంతరం, జోగినాయుడు, సురేష్ బేతాలు పిటిసి ప్రిన్సిపాల్ రాజా శిఖామణిని కూడా పోలీసు శిక్షణ కళాశాలలో కలిసారు.

# యువత సామాజిక స్పృహ పెంపొందించుకోవాలి

విజయనగరం : ప్రతీ యువతీ, యువకుడు సమాజంపై సానుకూల అభిప్రాయాన్ని కలిగి, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని ఒక మంచి పౌరునిగా ఎదగాలని ఎ.యు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఆర్.డి. సంపత్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక పూల్‌బాగ్ ఎంఆర్‌పిజి కళాశాలలో జరిగిన ఏడురోజుల బృహత్ కార్యశాల ఆహ్వాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఇతరులకు సహాయపడినప్పుడే మానవజీవితానికి సార్థకత అని అన్నారు. పూల్‌బాగ్ కాలనీ స్లమ్‌లో నిర్వహించనున్న ఈ ఏడురోజుల మెగా వర్క్‌కేంప్‌కు కన్వీనర్‌గా ఉన్న జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.ఎన్‌విఎస్ సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎ.యు. ప్రత్యేకాధికారి ప్రొఫెసర్ చౌదరి అప్పారావు ప్రత్యేకాతిథిగా పాల్గొని యువత, సామాజిక సేవా అవసరం అనే అంశంపై వివరించారు. కళాశాల సంచాలకులు ప్రొఫెసర్ ఐ.భాస్కరరెడ్డి, ఫార్మశీ కళాశాల అధ్యక్షులు పి.ఉదయశంకర్, కె.రమణయ్య, డా.సరోజ్‌కుమార్, గోటేటి హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

### వామపక్షాల ఆధ్వర్యంలో

# రహదారులు దిగ్బంధం




పరవాడ: పరవాడమండలము లంకెల పాలెం నాలుగు రోడ్లు జంక్షన్ లో ప్రత్యేక హోదా కోసంర్యాలీని నిర్వహించారు.ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు రాష్ట్ర వై.యస్.ఆర్.సి.పి నాయకులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు లంకెలపాలెం నాలుగు రోడ్ల కూడలిలో ఈ రోజు చేపట్టిన వై.యస్.ఆర్.సి.పి రహదారుల దిగ్బంధనం కార్యక్రమాన్ని శాంతియుతంగా వామపక్షాలు మరియు విద్యార్థి సంఘాలు, వైసిపిపెందుర్తినియోజకవర్గఇనచార్జ అన్నంరెడ్డి అదీప్ రాజ్ , సిఇసిసభ్యులుపైలశ్రీనువాసురావు అద్వర్యంలో రహదారులు దిగ్భందం కార్యక్రమాన్ని చేపట్టారు. వీళ్ళతోపాటు సిపిఎం, సిఐటియు,జనసేననాయకులుఈరహదారులనిర్భందంకార్యక్రమనికిసంపూర్ణమద్దతుతెలియపరిచారు.ఈకార్యక్రమంలోవైసిపినాయకులుఇల్లపుప్రసాద్, పూర్ణందశర్మ,పైలహరేష్, వెన్నెల సన్యాశిరావు జనసేన నాయకులు మోటూరు సన్యాశినాయుడు, సర్వసిద్ది సన్యాశిరాజు సిఐటియునాయకులు గనిశెట్టి సత్యనారాయణ, వి.వి.శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో
## వైభవంగా శ్రీరాముని రాటోత్సవము

పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో గురువారము శ్రీరాముని రాటోత్సవము ఘనంగా జరిగింది. శ్రీరామనవమి పురస్కరంచుకొని పరవాడలోసర్పంచు చుక్కరాము నాయుడు దంపతులచేశ్రీరామునిరాటోత్సవముఘనంగాఏర్పాటుచేసారు. అనంతరముఅయనమాట్లడుతూప్రతి ఎడాదిలాగే ఈఏడాది కూడా శ్రీరామనవమి ఉత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈసందర్భంగాఅయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు సిరపురపు అప్పలనాయుడు, పెలపోతి నాయుడు(పెద్దింటి) పోతల అప్పలనాయుడు, పైల రామ చంద్రరావు, పైలబుజ్జి,చిరికి అప్పారావు, జగదీశ్, రమణాజీ, తదితరులు పాల్గొన్నారు.

## గొర్లివానిపాలెంలో
## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

ముఖ్యఅతిథిగా హాజరైన పరవాడ సిఐ స్వామినాయుడు



పరవాడ:పరవాడమండలము గొర్లివానిపాలెం గ్రామంలో బంగారు మాంబ పండుగసందర్భంగా జిల్లాస్థాయిక్రికెట్ పోటీలును ఏర్పాటు చేసారు.ఈకార్యక్రమానికిముఖ్య అతిదిగాపరవాడసిఐ స్వామినాయుడు హజరైన్నారు.అనంతరముఈజిల్లాస్థాయి క్రికెట్ పోటీలును అతనిచేతులు మీదగా ప్రారంబించారు. అనంతరము అయన మాట్లడుతూ క్రీడలుమానశిక ఉల్లాశంతో పాటు శారిరీకదృడత్వాన్ని పెంచు కోవాడానికి తోడ్పతాయినిఅన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అద్యక్షులు గొర్లిగోపి,డాక్టర్ బాలసుబ్రమణ్యం, జిల్లాతెలుగు యువతఅర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపుచిన్న, మండల టిడిపి ప్రదానకార్యదర్మిపైల రామచంద్రరావు, కలపాకశ్రీను, కింతాడరామరావు, పైల రాదాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చెయ్యపేటలో పూరిల్లు దగ్ధం

చీడికాడ: మండల కేంద్రం బుచ్చెయ్యపేటలో గారోజు కన్నయ్యకు చెందిన పూరిల్లు దగ్ధమైంది. కన్నయ్య ఇక్కడే తన కుటుంబ సభ్యులతో నివాసం ఉంటూ మెకానిక్ వర్క్ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అకస్మాత్తుగా అర్ధరాత్రి మంటలు వ్యాపించి పూరిల్లు దగ్ధమైంది. ప్రమాదంలో సుమారుగా రూ.50వేల వరకు ఆస్థినష్టం వుంటుందని బాధితుడు కన్నయ్య వాపోతున్నారు. స్థానిక ఎంపీటీసీ సుంకర శ్రీను సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించారు. అగ్ని ప్రమాద సమాచారాన్ని స్థానిక రెవెన్యూ సిబ్బందికి అందించారు.

### మొదటి పేజీ తరువాయి

## గీతం 'వర్సిటీకి యుజిసి 'అటానమీ హోదా'

నిర్వహణలో ఉన్నాయని వివరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అనుసరించుతున్న ఉన్నత ప్రమాణాలను పరిశీలించిన నాక్ 2017 సంవత్సరంలో ఎ+ గ్రేడ్ విద్యాలయంగా గుర్తింపును ఇవ్వడం ప్రస్తుతం అటానమీ హెూదాను పొందడానికి దారి తీసిందని వైస్-ఛాన్సలర్ తెలిపారు.

**'అటానమీ' హెూదా పొందడం ద్వారా 'గీతం' నూతన ప్రణాళికలు**

దేశంలో డీమ్డ్ విశ్వవిద్యాలయాలకు 'అటానమీ' హెూదా కల్పించడం ఉన్నత విద్యా రంగంలో సరికొత్త మార్పుగా వైస్-ఛాన్సలర్ పేర్కొన్నారు. దాదాపు 140 కి పైగా డీమ్డ్ విశ్వవిద్యాలయాలు ఉన్నప్పటికీ 'గీతం' అటానమీ హెూదాను పొందడం విశ్వ విద్యాలయానికి లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

అటానమీ హెూదాతో పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కొత్త తరం నైపుణ్యతతో కూడిన కోర్సులను త్వరిత గతిన ప్రారంభించగలుగుతామని యుజిసి అనుమతుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఉండదని వైస్-ఛాన్సలర్ తెలిపారు. విదేశీ విశ్వవిద్యాలయాలయు చెందిన నిపుణులైన ఫ్యాకల్టీ సభ్యులను నియమించుకోవడం, విదేశీ విద్యార్థులకు ప్రవేశం కల్పించడం తమ నూతన ప్రణాళికలతో భాగమని వైస్ ఛాన్సలర్ వెల్లడించారు. అటానమీ హెూదాతో ఇతర రాష్ట్రాలలో గీతం ప్రాంగణాలను నెలకొల్పడానికి అవకాశాలను పరిశీలిస్తామని అలాగే పరిశోధనా కేంద్రాలు, ఇంక్యుబేషన్ సెంటర్‌లను పూర్తి స్థాయితో తీర్చిదిద్దుతామని తెలిపారు. గీతం దూర విద్యా కోర్సులకు సంబంధించి నూతన కోర్సులను ప్రారంభించే యోచనలో ఉన్నట్లు వైస్-ఛాన్సలర్ వెల్లడించారు.

అటానమీ హెూదా ద్వారా గీతంలో ఇప్పటికే నెలకొల్పిన ఫిన్‌టెక్ అకాడమీ, స్కూల్ ఆఫ్ గాంధియన్ సెంటర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ బయో సైన్సెస్ వంటివి మరింత ప్రాచుర్యం పొందగలవన్నారు. అటానమీ హెూదా ద్వారా ప్రసిద్ధి చెందిన విదేశీ విద్యాలయాలతో కలిసి సంయుక్త కోర్సుల నిర్వహణకు మార్గం ఏర్పడుతుందని త్వరలో రష్యాలోని ప్రపంచ ప్రసిద్ధ సెయింట్ పీటర్స్ బర్గ్ మెరైన్ టెక్నికల్ విశ్వవిద్యాలయంతో కలసి నౌకా నిర్మాణం, సముద్ర వాహన నౌకల తయారీపై కోర్సులు నిర్వహించనున్నట్లు వైస్ ఛాన్సలర్ వెల్లడించారు.

## అవినీతిపరులకు పీఎంవో గస్తీకాస్తుందా

కేసుల్లో ఉన్న వ్యక్తి సీబీఐ మాజీ డె%రెక్టర్‌ను కలిస్తే కేసులు పెట్టారనే విషయాన్ని సీఎం గుర్తుచేశారు. తాను, తన కుటుంబం ఎలాంటి అవినీతికి పాల్పడలేదని స్పష్టంచేశారు. ప్రత్యేక హోదా, పారిశ్రామిక రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, పారిశ్రామిక రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐదు కోట్ల మంది ఆంధ్రప్రజలే తనకు హైకమాండ్ అని ముఖ్యమంత్రి అన్నారు. ఇచ్చేవాడికి తీసుకునేవాడు లోకువ అన్నట్టుగా కేంద్రం వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

## మాదాపూర్‌లో భారీ అగ్నిప్రమాదం

మాదాపూర్‌లోని సైబర్ టవర్స్ సమీపంలోని పత్రికా నగర్లో ఖాళీ ప్రదేశంలో పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారు. మంగళవారం ఉదయం చెలరేగిన మంటల కారణంగా దాదాపు 150 గుడిసెలు దగ్ధమయ్యాయి. దీంతో ఆ కుటుంబాలన్నీ రోడ్డునపడ్డాయి. అందరూ కూలిపనికి వెళ్లిన సమయంలో ప్రమాదం సంభవించడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల ప్రజలు ఇక్కడే గుడిసెలు వేసుకొని కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న బాధితులు అక్కడికి చేరుకుని కాలి పోయిన తమ గుడిసెలు చూసి కుప్పకులిపోయారు. పైసా పైసా కూడా బెట్టుకుని దాచుకున్న సొమ్మంతా కాలిపోవడంతో వారి ఆవేదన వర్ణనాతీతంగా ఉంది.

**వెటర్నరీ విద్యార్థుల దీక్షకు జగన్ మద్దతు**

అందజేశారు. 2016లో వైఎస్ జగన్ మద్దతు తెలపడంతోనే ప్రభుత్వం దిగివచ్చి 250 మందికి ఆర్‌ఎల్‌యూలకు వీడీగా పదోన్నతి ఇచ్చినట్లు విద్యార్థులు తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందంటూ వైఎస్ జగన్ ప్రభుత్వంపై మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే వారి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. 1217 ఉద్యోగాల్లో సగం వెంటనే భర్తీ చేస్తామని, మిగతావాటిని ఒక సంవత్సరంలో భర్తీ చేస్తామని వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. కాగా రూరల్ లైవ్ స్టాక్ యూనిట్ (ఆర్ఎల్‌యూ)లను వెటర్నరీ డిస్పెన్సరీలుగా (వీడీ) అప్గ్రేడ్ చేయాలని గత 22రోజులుగా విద్యార్థులు రిలే దీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే.

# ఇసుక అక్రమ రవాణాని అరికట్టాలి దీక్ష చేపట్టిన గిరినాయుడు

అనకాపల్లి : జిల్లాలో అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని వెంకటుపాలెం గ్రామానికి చెందిన పాలమరశెట్టి గిరినాయుడు డిమాండ్ చేసాడు. ఈ మేరకు మండల తహశీల్దార్ కార్యలయం వద్ద 24 గంటల నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహశీలాదర్ ఈమేరకు వినతిపత్రం అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇసుక దోపిడీ జరుగుతున్న సంబందిత అధికారులు నిమ్మకు నిరెత్తకుండా వ్యవహరించడం తగదన్నారు. జిల్లాలో అనకాపల్లి, చోడవరం, మాడుగుల, పాయకరావుపేట, తదితర మండలాలలో వీపరీతమైన ఇసుక దోపిడి జరుగుతుందని ఆరోపించారు. గ్రోయిన్ల్లు త్రవ్వి ఆయకట్టు (గట్టు) లోతుగా తవ్వివేసి రైతుల పంటపొలాలకు నీరు అందకుండా చేస్తున్నారు. తద్వారా రైతులు అనేక ఇబ్బందులు పడి ఎన్ని పర్యాయములు సంబందింత అధికారుల దృష్టికి తెచ్చిన అధికారులు ఏమాత్రం చలించడంలేదన్నారు. ఇటువంటి చర్యలు వలన ప్రజలకు అధికారులపై నమ్మకం పోతుందన్నారు. కేవలం ఇసుక కొరకు గ్రోయిన్ల్లు బాంబు బ్లాస్టింగులతో పేల్చడంతో లోతైన గొయ్యలు ఏర్పడి ఆ లోతుల్లో అనేక మంది మృత్యువాత పడిన సంఘటన చాలా వెలుగులోకి వచ్చాయి. ఇసుక దొంగల ఆగడాలని అరికట్టే ప్రయత్నంలో పోలీసులు ఎన్నిసార్లు నిరోదించడానికి ప్రయత్నం చేసిన పోలీసులపై కూడా భౌతిక దాడులకు పాల్పడిన సంఘటనలు కూడా జిల్లాలో చోటుచేసుకున్నాయని చెప్పారు. వీరిపైన కాకుండా పత్రికా విలేకరులపైన, సామాజిక కార్యకర్తలపైన, ఈ ఇసుక మాఫియా ఎదురుదాడులకు తెగబడడం ఈ జిల్లాలో కొన్ని సంఘటనలు కూడా జరిగాయని చెప్పారు. గతంలో అక్రమ ఇసుక రవాణాని అడ్డుకున్న ఒక ఎస్సైపై కూడా లారీతో దాడి చేసి, తీవ్ర గాయపరచిన సంఘటన కూడా ఉందన్నారు. 2013 సంవత్సరంలో అనకాపల్లి మండలంలో తగరంపూడిలో ఉన్న బ్రిటీష్ కాలంలో రైతు శ్రేయస్సుకై ప్రతిష్టాత్మకంగా నిర్మించిన గ్రోయినును కూడా ఇసుక మాఫియా గ్యాంగు బాంబులు పెట్టి బ్లాస్టింగ్ చేసిన సంఘటన కూడా రాష్ట్రంలో సంచలనం రేపిందని చెప్పారు. జిల్లాలో సంబందింత

ఉన్నతధికారులు ఈ గ్రోయిన్‌లు కూడా పరిశీలించి మరల పుననిర్మాణం కూడా చేయడం జరిగింది. దోషులు తప్పించుకున్నారు. కాని దోషులపై చర్యలు లేవు.

ఇటువంటి ఇసుక అక్రమ త్రవ్వకాలు వలన ప్రభుత్వానికి వేల కోట్లాది రూపాయలు గండి కొడుతున్నారని చెప్పారు. ఇటువంటి అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తున్న మాఫియా ఆగడాలను, అరికట్టాలంటే దీనికి ప్రత్యేక పోలీస్ బలగం టీమ్, విజిలెన్స్ అధికారులను నియమిస్తే కొంత మేరకు ప్రభుత్వ ఆస్థిని కాపాడుగలుగుతాం. ఇటీవల చోడవరం నియోజకవర్గంలో జుత్తాడ గ్రామంలో రేయింబగళ్లు ఇసుక మాఫియా తరలించుకుపోతున్నారని, వీరిపై దృష్టిసారించాలన్నారు. వెంటనే వీరిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# హోరెత్తిన రహదారుల దిగ్భందం

### జిల్లా అంతటా ఆందోళన పెద్ద ఎత్తున నిలిచిపోయిన వాహనాలు

### వేర్వేరుగా టీడీపీ ..... ఇతర పక్షాలు

అనకాపల్లి ..... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, జనసేన, సిపిఐ, సిపిఎం, ఉత్తరాంధ్రా చర్చావేదికతో పాటు పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు ఆందోళనలో పాల్గొని వాహనాలను అడ్డగించారు. పూడిమడకరోడులో బైపాస్ రోడ్ జంక్షన్‌లో చేసిన ఆందోళనతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు ఎంత వారించినా ఆందోళాకారులు శాంతించలేదు. సుమారు గంటకు పైగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వరుదు కళ్యాణి, మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, మందపాటి జానకి రామరాజు, సూరిశెట్టి రమణ అప్పారావు, బొడ్డెడ ప్రసాద్, సిపిఎం నాయకులు ఎ. బాలకృష్ణ, సిపిఐ నాయకులు వైఎన్ భద్రం, రాజాన దొరబాబు, ఉత్తరాంధ్ర చర్చావేదిక నుండి చదరం నాగేశ్వరరావు, ప్రజా రాజకీయవేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్‌బాబు, అబ్దుల్ కలాం సేవా సంస్థ కన్వీనర్ ఆళ్ల ప్రవీణ్, తదితరులు ప్రసంగించారు. హోదా ప్రభుత్వం ప్రకటించేవరకు ఆందోళన ఆపేది లేదని ప్రకటించారు. కేంద్రం ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాలకు నిదుల కేటాయింపు పై ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేసారు. తెలుగుదేశం పార్టీ విపక్షాలతో కలిసి రాకుండా, ప్రత్యేకంగా



నిరసన తెలియజేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఇప్పటికీ టీడీపీ వైఖరి స్పష్టంగా లేదని విమర్శించారు. విపక్షాలతో కలిసి రావాలని డిమాండ్ చేసారు. అన్ని పక్షాలు ఏకమై ఆందోళన కొనసాగిస్తేనే కేంద్రం దిగివస్తుందని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం మాట్లాడుతూ కేంద్రం దిగి వచ్చేవరకు పోరాటం ఆగదన్నారు.

# రూ.3.5 కోట్ల వ్యక్తిగత రుణాల పంపిణీ

కొయ్యూరు : నర్సీపట్నం బ్రాంచి పరిధిలో గల చింతపల్లి, కొయ్యూరు మండలాలకు సంబంధించి రూ.3.5 కోట్ల మేర వ్యక్తిగత రుణాలు ఇచ్చారని కేంద్ర సహకార బ్యాంకు నర్సీపట్నం బ్రాంచ్ సూపర్‌వైజర్ పివి.సత్యనారాయణ తెలిపారు. వ్యక్తిగత రుణాల బకాయిల వసూలు చర్యల్లో భాగంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టేందుకు విచ్చేసిన సూపర్‌వైజర్ మాట్లాడారు.

నాలుగేళ్ల కాల వ్యవధిలో ఉపాధ్యాయుడు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు 34 మందికి తమ బ్యాంకు ద్వారా వ్యక్తిగత రుణాలు మంజూరు చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో కొయ్యూరు సహకార సంఘ కార్యదర్శి సత్యనారాయణ, మెసెంజర్ శ్రీరామ్మూర్తి ఉన్నారు.

## రైల్వేజోన్, హోదా కోరుతూ

# జాతీయ రహదారి దిగ్బంధం

- ప్రజలను మోసగిస్తున్న బిజెపికి బుద్ధి చెప్పండి
- సిపిఐ(ఎం) నగర కార్యవర్గ సభ్యుడు పద్మనాభరాజు పిలుపు




విశాఖ సిటీః విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఇవ్వాలని, ఎపికి ప్రత్యేక కేటగిరి హోదా ప్రకటించాలని, విభజన చట్టం హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మద్దిలపాలెంలో జాతీయ రహదారిని గంటన్నరపాటు దిగ్బంధం చేయడం జరిగింది. సిపిఐ(ఎం) కార్యకర్తలు కళాభారతి దగ్గర ఉన్న పార్టీ నగర కార్యాలయం నుండి ప్రదర్శనగా వచ్చారు. మద్దిలపాలెం సిగ్నల్ కూడలిని చుట్టుముట్టారు. నగరంలో గాజువాక, ఎన్.ఏ.డి, మద్దిలపాలెం, డైరీఫారం, మధురవాడ ప్రాంతాల్లో సిపిఐ(ఎం) కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని జాతీయ రహదారిని దిగ్బంధించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) నగర కార్యవర్గ సభ్యులు వి.యస్.పద్మనాభరాజు మాట్లాడుతూ బిజెపి, తెలుగుదేశం కలిసి నాలుగేళ్ల నుండి ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేశాయన్నారు. బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని, రైల్వేజోన్ ఇస్తామని, విభజన హామీలు అమలు చేస్తామని చెప్పి చివరికి ఏమీ చేయమని చెప్పడం సిగ్గుమాలిన పని అన్నారు. బిజెపి ద్రోహంతో ప్రజల్లో వ్యతిరేకత రావడంతో తెలుగు దేశం ఎన్‌డిఏతో తెగతెంపులు చేసుకొని బయటకు రావాల్సి వచ్చిందన్నారు. ఇప్పటికే సిపిఐ (ఎం) పార్టీ రాష్ట్రవ్యాపితంగా బిజెపి యొక్క మోసాన్ని ప్రజలకు తెలియజేసేందుకు మహా పాద యాత్రలు చేపడు తోందన్నారు. విశాఖపట్నం రైల్వేజోన్, ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు. రైల్వేజోన్ వస్తే యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు వెనుక బడిన ప్రాంతాలు గనుక వాటికి బుందేల్‌ఖండ్ తరహాలో 15వేల కోట్లు రూపాయలు ప్యాకేజీ ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా కేటాయింపు లేదు.

కడప ఉక్కు, దుగ్గరాజు పట్నం పోర్టు, పోలవరం ప్రాజెక్టు అనేక అంశాలు ఉన్నప్పటికీ ఏదీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని సిపిఐ(ఎం) నగర కార్యవర్గ సభ్యుడు పద్మనాభరాజు పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) కార్యవర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, బి.జగన్, నగర కమిటీ సభ్యులు పి.మణి, జి.యస్.రాజేశ్వర రావు, రాజు, జగదాంబజోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు, మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, అక్కయ్యపాలెం జోన్ కార్యదర్శి ఎం.ప్రదీప్ కుమార్, నాయకులు చలపతి, పోలేశ్వరరావు, కుమారి, అప్పారావు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు హజ్రత్ ఖ్వాజా గరీబ్ చాదర్

# చందనోత్స వేడుకలు



కంచరపాలెం: నేడు హజ్రత్ ఖ్వాజా గరీబ్ చాదర్ చందనోత్స వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు వైకాపా నగర ప్రచార కమిటి అద్యక్షుడు బర్కత్ అలీ తెలియజేశారు. ఈమేరకు జివిఎంసి 40వ వార్డు పరిధి పంజాబ్ హోటల్ కూడలి జి.ఎన్ . మెన్షన్ వద్ద ఛాదర్ వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. వేడుకల్లో బాగంగా ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో తక్రిర్ శాంతి సందేశం కార్యక్రమం ఉంటుందని అనంతరం దావత్ అన్న సమారాధన నిర్వహిస్తామన్నారు . కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు .

## సహజ వనరుల వినియోగంలో సెన్సార్‌ల వినియోగం

### రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వర రావు




ఆంధ్రా యూనివర్శిటీః సహజ వనరుల సమర్థ నిర్వహణకు సెన్సార్‌లు ఉపకరిస్తాయని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు అన్నారు. గురువారం ఉదయం ఏయూ ఇనుస్ట్రుమెంటేషన్ విభాగంలో నిర్వహిస్తున్న మైక్రో సెన్సార్ డిజైన్ సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పరిమితంగా ఉన్న సహజ వనరులను సమర్థంగా నిర్వహించడం ఎంతో అవసరమన్నారు. నానో టెక్నాలజీ అనేక రంగాలపై ప్రభావం చూపుతోందన్నారు. మైక్రో సెన్సార్‌లపై నేడు ఆధారపడటం జరుగుతోందన్నారు. వర్తమాన అంశాలపై సదస్సులు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు.వైద్య చికిత్స విధానాలలో సెన్సార్‌ల వినియోగం పెరిగిందన్నారు. వీటిని దుర్వినియోగం చేయకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు.

వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.ఎస్ ప్రసాద బాబు మాట్లాడుతూ విభాగాలను ఆధునీకరించడం జరుగుతోందన్నారు. వైద్య రంగంలో మైక్రో సెన్సార్‌లు కీలకమన్నారు.

సదస్సు సంచాలకులు ఆచార్య డి.వి రామకోటి రెడ్డి మాట్లాడుతూ నానో, సెన్సార్ రంగాలలో నిపుణులను తయారు చేసి అందించే దిశగా విభాగం పనిచేస్తోందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా తాము ఈ రంగంలో విశిష్ట పరిశోధనలు జరుపుతున్నామన్నారు.

కార్యక్రమంలో విభాగ బిఓఎస్ చైర్మన్ శ్రీనివాసరావు, పట్నాయక్, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మమార్గాన్ని చూపేది రామాయణం

### ఘనంగా శ్రీరామ నవమి నవరాత్రి ఉత్సవాలు

విశాఖపట్నంః ధర్మమార్గాన్ని చూపేది రామాయణమని ఆంధ్రవిశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె.పి.ఆర్ విఠల్ మూర్తి అన్నారు. శుక్రవారం సాయంత్రం విజయనగరం జిల్లా, ఎల్ కోట మండలం శ్రీరామపురం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీరామ నవమి నవరాత్రి ఉత్సవాలలో అరణ్యకాండ ప్రవచనం జరిపారు. ప్రజలకు ధర్మాన్ని ప్రబోధించే మహత్తర కావ్యంగా రామాయణం నిలుస్తుందన్నారు. ఏయూ తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు కె.మలయ వాసిని మాట్లాడుతూ రామాయణం ఉత్కృష్ణ విలువలతో వ్యక్తిత్వ వికాస గ్రంధంగా నిలుస్తుందన్నారు.

పాఠశాల స్థాయి విద్యార్థులు రాయామణం, సుందర కాండలను తప్పని సరిగా తెలుసుకోవాలన్నారు. వ్యక్తి జీవనాన్ని మెరుగు పరచడానికి రామాయణం ఉపకరించే విధానాన్ని వివరించారు. అనంతరం అనకాపల్లికి చెందిన ఇంద్రగంటి కళ్యాణి పార్వతీ కళ్యాణ ఘట్టాన్ని హరికథాగానం చేశారు.

అనంతరం నిర్వాహకులు ఆచార్య కె.పి.ఆర్ విఠల్ మూర్తి, మలయ వాసిని దంపతులను సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు. కార్యక్రమంలో శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ అద్యక్షులు డాక్టర్ తెన్నేటి సుబ్బారావు, ఉపాధ్యక్షురాలు వడ్ల మాని కామేశ్వరమ్మ, కోశాధికారి వేదుల సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. పెద్దసంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని ప్రవచనం ఆలకించి, హరికథను తిలకించారు.

అనంతరం ప్రసాద వితరణ జరిపారు.

## ఏపిజీవి బ్యాంక్

# మహిళ సాధికారత సమావేశం



చినగంట్యాడ : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ చినగంట్యాడ బ్రాంచ్‌నందు మహిళ సాధికారత సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సుమారు 250 మంది మహిళలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ ముఖ్య అతిధిగా పిడివిసిడి శ్రీనివాస్, గాజువాక జోన్-5 కమిషనర్, చక్రధర్ అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఎ.ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ మహిళలందరూ ఆర్థికంగా ఎదగాలని కోరారు. రీజనల్ మేనేజర్ పి. సూర్యనారాయణ మాట్లాడుతూ మార్చి ఒక్క వారంలోనే 8 కోట్ల రూపాయలు రుణాలు డ్వాక్రా మహిళలకు మంజూరు చేయడం జరిగింది. మహిళలందరూ ఆర్థికంగా ఎదిగి సమాజ అభివృద్ధికి సహకరించాలని కోరారు. పి.డి. శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని బ్యాంకులలో ఏపీ జీవీ బ్యాంకు మహిళలకు ఎక్కువగా రుణ వితరణతో సహాయ సహకారాలు అందిస్తున్నాయని, ఇది అభినందనీయమనీ అన్నారు. గాజువాక-5 కమిషనర్ చక్రధర్ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళా భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందని అన్నారు. జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ ట్రైనింగ్ నుండి (ఎస్‌హెచ్‌జి గ్రూప్) మహిళ సంఘాల గురించి తెలుసుకున్నానని, డ్వాక్రా మహిళలు ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, ఈ సమావేశంలో ఇంతమంది మహిళలను చూసి చాలా సంతోషం కలిగిందని, ప్రభుత్వం తరఫున మహిళాభివృద్ధికి ఏ విధమైన సహాయ శిక్షణగాని అవసరమైనచో తప్పక అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో బ్యాంక్ సిబ్బంది, యుసి సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి సమస్యలు సంక్లిష్టంగా మారుతున్నాయి

### ఎన్‌జిఆర్ఐ సంచాలకులు వి.ఎం తివారి




ఆంధ్రా యూనివర్శిటీః నీటి సమస్యలు సంక్లిష్టంగా మారుతున్నాయని సిఎస్ఐఆర్ నేషన్‌జియో ఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సంచాలకులు ఆచార్య వి.ఎం తివారి అన్నారు. గురువారం ఉదయం ఏయూ జియో ఫిజిక్స్, జియాలజీ విభాగాలు, అసోసియేషన్ ఆఫ్ హైడ్రాలజిస్ట్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయ సదస్సు ' నీటి సవాళ్లకు ప్రకృతి ఆధారిత పరిష్కారాలు'ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుత నీటి లభ్యత, వినియోగం సవాళ్లను విసురుతోందన్నారు. యువతను చైతన్యవంతం చేస్తూ, దీనిలో అవగాహన పెంపొందించడం అవసరమన్నారు. ఉత్సాహభరితంగా నేర్చుకోవాలనే ఆసక్తితో యువత సాగాలన్నారు.

సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు మాట్లాడుతూ వర్షపు నీటిని ఒడిసి పట్టడం ఎంతో అవసరమన్నారు. నేటి ప్రజలకు నీటిపై తగిన అవగాహన లేకపోవడం విచారకరమన్నారు. భవిష్యత్తులో వాటర్ హాలీడే ఎదురయ్యే అవకాశం ఉందన్నారు.

**మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్**

**ఇ-టెండర్ల ఆహ్వాన ప్రకటన**

భారత రాష్ట్రపతి తరఫున క్రింద పేర్కొన్న పని కొరకు సింగిల్ స్టేజ్ రెండు కవర్ల బిడ్లు పద్ధతిన కమాండర్ వర్క్సు ఇంజనీర్, నెం.2 చీఫ్ ఇంజనీర్ (నౌకాదళం) కాంప్లెక్స్, స్టేషన్ రోడ్డు, విశాఖపట్నం-530004 వారు ఏక మొత్తము ఆన్‌లైన్ బిడ్లను కోరుతున్నారు :

1 (ఎ) పని పేరు : **డాల్ఫిన్ హిల్, విశాఖపట్నం వద్ద ప్రస్తుతమున్న వోల్నా టవర్ స్థానంలో కొత్త టవర్ నిర్మాణం**
(బి) అంచనా విలువ : రూ. 140.00 లక్షలు
(సి) పని పూర్తి కాలం : 180 రోజులు
(డి) టెండరు ఐడి : 2018-ఎంఇఎస్-172854-1

మరిన్ని వివరాలకై వెబ్‌సైట్ www.defproc.gov.in/eprocure.gov.in ను చూడగలరు

davp 10102/11/2614/1718

డిపిడబ్ల్యుఇ (కాంట్రాక్టులు)
సిడబ్ల్యుఇ (పి) విశాఖపట్నం కొరకు

# 26న ఏపీడబ్ల్యూజేఎఫ్ ఛలో అమరావతి

- 2000 మందితో భారీ ర్యాలీ
- సొంతింటి కలతో పాటు పలు సమస్యల సాధనకు సదస్సు
- ఏపీడబ్ల్యూజేఎఫ్ పదేళ్ల పండగ



విశాఖపట్నంః ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల 26వ తేదీన విజయవాడలో భారీ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తెలియ జేశారు. గురువారం ద్వారకానగర్‌లో హోటల్ బుద్ధిల్ పార్కులో ఏర్పాటు చేసిన ఏపీడబ్ల్యూజేఎఫ్ మహా విశాఖ నగర శాఖ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26న ఛలో అమరావతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని విజయవాడలోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం నుండి 2000 మందితో భారీ ర్యాలీని తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ర్యాలీని సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి కాల్వ శ్రీనివాసులు ప్రారంభిస్తారని ర్యాలీ అనంతరం నిర్వహిస్తున్న పదేళ్ల సంబరాల్లో రాష్ట్ర మంత్రులు, అధికారులు, వివిధ పార్టీల నేతలు పాల్గొంటారని పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ మహా విశాఖ నగర శాఖ అధ్యక్షులు పి.నారాయణ్ మాట్లాడుతూ ఛలో అమరావతికి విశాఖపట్నం నుండి 60 మందికి పైగా జర్నలిస్టులు బస్సుల్లో బయల్దేరి వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ఛలో అమరావతికి బయల్దేరి వచ్చే జర్నలిస్టులు 7799966355, 9848291749 సెల్ నంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్, కోశాధికారి ఎ.సాంబ శివరావు, రూరల్ జిల్లా కార్యదర్శి ఈశ్వరరావు, బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు శివప్రసాద్, ఎన్.రామకృష్ణ, మంగు శ్రీనివాసరావు, బి.సీతారామమూర్తి, కె.మురళీకృష్ణ, ఎం.ఎ.ఎన్. పాత్రుడు, ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, ఉదయ్ కుమార్, రమేష్, నగేష్ బాబు, నాగేశ్వరరావు, పెనుమత్స శ్రీహరి రాజు, విజయకుమార్, ఎం.వి.రాజశేఖర్, కృష్ణవేణి, ప్రభాకర్, విశ్వేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రహదారి దిగ్బంధనం



భీమునిపట్నం : తగరపువలస లో విభజన హామీలు నెరవేర్చాలని తగరపువలస బైపాస్ రోడ్డు అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో గురు వారం రహదారుల దిగ్బంధనం చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వే జోన్,పోలవరానికి నిధులు ఇస్తామని ఆశ చూపి ఇప్పుడు ఇవ్వకుండా మోసం చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా అన్ని పార్టీలు ఏకత్రాటిపై నడిచి పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక హోదా వలన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించగలుగు తారనీ అన్నారు. ప్రత్యేక హోదా ఆంధ్రులహక్కు,విభజన హామీ లను వెంటనే అమలు చేయాలని పోస్టర్లతో రోడ్డు గంట పాటు దిగ్బంధనం చేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైసీపీ నుంచి అక్రమాని వెంకటరావు ,అక్రమాని విజయనిర్మల,ఉప్పాడ నాగేశ్వర రావు, జీరు.వెంకట్ రెడ్డి, కిరణ్ రెడ్డి, వై.కా.పా విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాంభుక్త ప్రభాకర్ నాయుడు,, గరికిన. వెంకట్, సిపిఐ నుంచి అల్లు బాబూరావు, నాగోతి. అప్పలరాజు, సరగడ ఈశ్వర్రావు, సిపిఎం, నుంచి మోర అప్పలరాజు ఎస్. అప్పలనాయుడు, కోరాడ లక్ష్మణ కుమార్, తెడ్డు.రామదాసు, పతివాడ రాం బాబు, ఎల్లపు సత్యారావు, సతీష్, రాజు, కె.సునీత, సింగిడి. గణేష్,, రాంప్రసాద్, ఎం.ప్రసాద్, శ్రీరాములు పాల్గొన్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**మెకనైజ్డ్ క్లీనింగ్ పని**

ప్రకటన సంఖ్య. WDS29-Shed cleaning-2017-19/5643

**పని పేరు:** డీజిల్ లోకో షెడ్/విశాఖపట్నం వద్ద ఇన్‌స్పెక్షన్ పిట్స్, ప్లాట్ ఫారంలు, RCD, AMM స్టోర్స్, సి.సి ఎప్రాన్ & ఓవర్ హాలింగ్ బెంచ్‌లు, డీజిల్ ట్రైనింగ్ స్కూలు యొక్క మెకనైజ్డ్ క్లీనింగ్ చేయుట మరియు నిరపాయకరమైన ఘన వ్యర్థాలను GVMC సూచించిన డంపింగ్ యార్డు, విశాఖపట్నం నందు పారబోయుటను రెండు సంవత్సరాల కాలం పాటు నిర్వర్తించుట.

**పని విలువ సుమారు:** ₹ 1,45,21,391/-, బయాన: ₹ 2,22,610/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,000/-, పని పూర్తి చేయు కాలం: 24 నెలలు (02 సంవత్సరములు).

**టెండరు ముగింపు తేది మరియు సమయం:** 23.04.2018న 1500 గంటలు

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

డివిజనల్ మెకానికల్ ఇంజనీరు (D), విశాఖపట్నం

PR-794/I/17-18

# స్లమ్స్‌కు చెందిన డ్రైయిన్స్ క్లీన్ చేయండి



విశాఖపట్నం: స్లమ్స్‌కు చెందిన డ్రెయిన్స్ క్లీన్ చేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా 26వ వార్డులో గురువారం ఆయన పర్యటించి పలు సూచనలు చేశారు. తొలుత యం.యస్.ఎఫ్-3 ను సందర్శించి హాజరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్లమ్స్‌కు చెందిన వుడ్‌యార్డ్, బైరాగిమఠం, పద్మానగర్, తారకరామనగర్‌లలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొన్నారు. వుడ్ యార్డు కాలనీకి చెందిన 12 కుటుంబాలకుగాను 9 కుటుంబాలకు త్రాగునీటి కొళాయిలు ఉన్నాయని, మిగిలిన మూడు కుటుంబాలకు లేవని తెలుపగా పరిశీలించి కోళాయి కనెక్షన్ అందజేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఇంటింటి నుండి చెత్త సేకరణకు వస్తున్నది లేనిది అడిగి తెలుసుకొన్నారు. ఓడి పాయింట్స్, ప్రజా మరుగుదొడ్ల సక్రమ నిర్వహణపై దృష్టి సారించాలని కోరారు. అన్ని కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ వద్ద డస్ట్‌బిన్ తప్పనిసరని, డస్ట్‌బిన్‌లేని షాపులకు జరిమానా విధించాలని ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలు సిబ్బంది దినచర్యలో భాగం కావాలని పేర్కోన్నారు. బైరాగిమఠం వద్ద శిథిలావస్థలో ఉన్న భవనం ఎవరిదో గుర్తించి దానిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని ఏసిపి సత్యనారాయణను ఆదేశించారు. అనంతరం 25వ వార్డులోని ప్రజామరుగుదొడ్డి, యూరినల్స్‌ను పరిశీలించి రన్నింగ్ వాటర్ ఉండేటట్లు చూడాలని పేర్కొన్నారు. పర్యటనలో జోనల్ కమిషనర్ బి.చిట్టిబాబు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, డి.ఇ మెకానికల్ వెంకటరావు, యం.యస్.ఎఫ్ ఇన్‌ఛార్జి గణేష్, ఇ.ఇ గణేష్‌కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## విజయభాను సంపాదకీయం

# వినియోగదారుల చిట్టా

తాజా సాంకేతిక పరిజ్ఞానం మూలంగా ఒక వ్యక్తి ఇష్టాయిష్టాలు, ప్రయోజనాలు, స్థితిగతులు మొదలైనవన్నీ వారికితెలువకుండానే, ఇతరుల చేతికి చేరే ప్రమాదం ఏర్పడ్డది. ఈ వివరాల ఆధారంగా వారిని ఏ విధంగా ఆకర్షించాలో వ్యాపార సంస్థలు ఎత్తుగడలను రూపొందించుకోవచ్చు. వినియోగదారులు తాము ఒక వ్యాపార వ్యూహంలో భాగంగా ప్రభావితం అవుతున్నామనేది గ్రహించలేరు. ఇది నైతికంగా సమర్థనీయం కాదు. అయితే వినియోగదారుల చిట్టాను సేకరించడం ద్వారా ప్రభుత్వాలు వ్యక్తుల హక్కులను హరించవచ్చుననీ, ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టవచ్చునని ఎంతోకాలంగా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇది వ్యాపార సంస్థలు ఉపయోగించుకోవడం కన్నా ప్రమాదకరమైనది. భారతీయుల వ్యక్తిగత వివరాలను దొంగిలించినట్టయితే సహించబోమంటూ కేంద్ర ఐటీ, న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ సోషల్ మీడియా సైట్ ఫేస్‌బుక్ స్థాపకుడిని హెచ్చరించడం సందర్భోచితంగా ఉన్నది. ప్రభుత్వం భావవ్యక్తీకరణ స్వేచ్ఛను గుర్తిస్తున్నదని, సోషల్ మీడి యా వేదికపై స్వేచ్ఛగా అభిప్రాయాలు పంచుకోవాలనేదే తమ అభిమతమని అయితే అవాంఛనీయ విధానాల ద్వారా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేయ ప్రయత్నిస్తే సహించబోమని ఆయన స్పష్టం చేశారు. అమెరికాలో, బ్రిటన్‌లో ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయడానికి సోషల్ మీడియా ఉపయోగపడిన తీరు ప్రజాస్వామ్య ప్రియులు ఉలిక్కిపడేలా చేసింది. 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లోనూ, ఇదేవిధంగా బ్రిటన్‌లో బ్రెగ్జిట్‌పై ప్రజాభిప్రాయ సేకరణ జరిగినప్పుడు కేంబ్రిడ్జి అనలిటికా అనే సంస్థ ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయడానికి సోషల్ మీడియాను ఉపయోగించుకున్నదనే ఆరోపణలు దుమారం రేపుతున్నాయి. దీంతో అమెరికాలోనూ, బ్రిటన్‌లోనూ ఈ సంస్థపై దర్యాప్తు సాగుతున్నది. ఈలోగా భారత్‌తోపాటు దక్షిణాసియా దేశాలలోనూ ఈ కేంబ్రిడ్జి అనలిటికా చాప కింద నీరులా ప్రవేశిస్తున్నదనే వార్తలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. మన దేశంలో 2019 ఎన్నికలలో సహకరిస్తామంటూ ఈ సంస్థ కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకత్వాలతో చర్చలు జరుపుతున్నదని తాజా వార్తలను బట్టి తెలుస్తున్నది. అయితే దేశంలోని రాజకీయపక్షాలు కూడబలుక్కుని ఇటువంటి అనారోగ్యకర పోకడలను అడ్డుకునే విధానాన్ని చర్చించాలె. కానీ బాధ్యతాయుతంగా వ్యవహరించవలసిన బీజేపీ, కాంగ్రెస్ పరస్పరం బురద జల్లుకుంటున్నాయి. కేంబ్రిడ్జి అనలిటికాతో సంబంధాలు ఉన్నది మీకంటే మీకని విమర్శించుకుంటున్నాయి. కేంబ్రిడ్జి అనలిటికా సంస్థ ఫేస్‌బుక్ ఆధారంగా వినియోగదారుల వ్యక్తిగత వివరాలను సేకరించి తమతో ఒప్పందం కుదుర్చుకున్న నాయకులకు మద్దతుగా ప్రచారం చేయడానికి ఉపయోగించుకున్నది. ఒక పరిశోధకుడు తన పరిశోధన కోసమనే కారణం చూపి ఈ వివరాలను సేకరించాడు. అంతిమంగా ఈ వివరాలు కేం బ్రిడ్జి అనలిటికా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న నాయకుల కోసం ఉపయోగపడ్డాయి. ఈ వినియోగదారుల చిట్టా (డేటా) చౌర్యం సాగుతున్నదని తెలిసీ ఫేస్‌బుక్ సంస్థ చూడనట్టు వ్యవహరించింది. వ్యక్తిగత వివరాలను పెద్ద ఎత్తున సేకరించడం ద్వారా తాము రాజకీయాలను ప్రభావితం చేశామని కేంబ్రిడ్జి అనలిటికా సంస్థ సీఈవోగా పనిచేసిన వ్యక్తే స్వయంగా వెల్లడించడం గమనార్హం. ఎన్నికలను ప్రభావి తం చేయడానికి కేంబ్రిడ్జి అనలిటికా అనుసరించిన విధానాలు దిగ్భ్రాంతికరంగా ఉన్నాయి. వ్యక్తిగత వివరాలను సేకరించడమే కాకుండా, ఆ విషయం పొక్కకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రత్యర్థుల ప్రతిష్ఠను దెబ్బతీయడానికి యువతులను ఎరగా వేశారు. దాదాపు ఐదు కోట్లమంది వివరాలను సేకరించారు. నలభైకి పైగా రాజకీయ పోటీలలో ఈ సంస్థ తలదూర్చిందనేది ఆ సంస్థ సీఈవోగా ఇటీవలి వరకు పనిచేసిన నిక్స్ స్వయంగా వెల్లడించాడు. ఈ నేపథ్యంలో వ్యక్తిగత వివరాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలనే భావన బలపడుతున్నది. అయితే దీని ని అరికట్టడం కూడా అంత సులభం కాదు. తాజా సాంకేతిక పరిజ్ఞానం మూలంగా ఒక వ్యక్తి ఇష్టాయిష్టాలు, ప్రయోజనాలు, స్థితిగతులు మొదలైనవన్నీ వారికి తెలువకుండానే, ఇతరుల చేతికి చేరే ప్రమాదం ఏర్పడ్డది. ఈ వివరాల ఆధారంగా వారిని ఏ విధంగా ఆకర్షించాలో వ్యాపార సంస్థలు ఎత్తుగడలను రూపొందించుకోవచ్చు. వినియోగదారులు తాము ఒక వ్యాపార వ్యూహంలో భాగంగా ప్రభావితం అవుతున్నామనేది గ్రహించలేరు. ఇది నైతికంగా సమర్థనీయం కాదు. అయితే వినియోగదారుల చిట్టాను సేకరించడం ద్వారా ప్రభుత్వాలు వ్యక్తుల హక్కులను హరించవచ్చుననీ, ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టవచ్చునని ఎంతోకాలంగా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇది వ్యాపార సంస్థలు ఉపయోగించుకోవడం కన్నా ప్రమాదకరమైనది. అయితే ఈ వ్యక్తుల చిట్టాను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవచ్చునని భావిస్తున్నారు.

# భాజపాకు నాగం గుడ్‌బై

హైదరాబాద్: మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. నాగర్ కర్నూలులోని తన అనుచరులతో సుదీర్ఘంగా సమావేశమైన అనంతరం ఆయన భాజపాను వీడాలని నిర్ణయించుకున్నారు. గత కొంతకాలంగా భాజపాలో తనకు ప్రాధాన్యం ఇవ్వడంలేదంటూ ఆయన గత కొంతకాలంగా అసంతృప్తితో ఉన్నారు. 2013లో భాజపాలో చేరిన ఆయన అప్పట్నుంచి భాజపా తన సేవల్ని సరిగా వినియోగించుకోవడంలేదంటూ వ్యతిరేకతతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన భాజపాను వీడతారనే ప్రచారం జరుగుతూ వస్తోంది. దీనికి తెరదించుతూ ఈ రోజు ఆయన భాజపాను వీడాలని నిర్ణయించుకున్నారు. ఈ ఉదయం నుంచి ఆయన కార్యకర్తలతో పార్టీని వీడే విషయంలో మంతనాలు జరిపి వారి అభీష్టం మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఆయన కాంగ్రెస్‌లో చేరితే బాగుంటుందని ఎక్కువ మంది కార్యకర్తలు అభిప్రాయపడుతున్నట్టు సమాచారం. అయితే, ఆయన ఏ పార్టీలో చేరతారనే విషయాన్ని మాత్రం ఇంకా స్పష్టం చేయలేదు. గతంలో తెలుగుదేశం పార్టీలో నాగం కీలక భూమిక పోషించారు.

నాగర్‌కర్నూలు నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మంత్రిగానూ పనిచేశారు. అనంతరం తెదేపాను వీడి తెలంగాణ నగారా పార్టీని పెట్టారు. 2013లో ఆ పార్టీని భాజపాలో విలీనం చేశారు. అప్పట్నుంచి ఆయన తన కుమారుడితో కలిసి భాజపాలోనే కొనసాగుతున్నారు.

# రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు షాక్.. నష్టాల్లో షేర్లు

దిల్లీ: అంబానీ సోదరుడు అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్)కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆర్‌కామ్ ఆస్తులను రిలయన్స్ జియోకు విక్రయించకుండా బాంబే హైకోర్టు విధించిన స్టేను ఎత్తివేసేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీనిపై మళ్లీ విచారణ జరిపేంత వరకు బాంబే హైకోర్టు తీర్పు కొనసాగుతుందని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 5కు వాయిదా వేసింది.

తీవ్ర అప్పుల్లో కూరుకుపోయిన ఆర్‌కామ్ ఆ భారాన్ని తగ్గించుకునేందుకు తన ఆస్తులను రిలయన్స్ జియో ఇన్ఫోకామ్‌కు విక్రయిస్తున్నట్లు గతేడాది డిసెంబరులో ప్రకటించింది. ఈ మేరకు అంబానీ సోదరులు అనిల్, ముఖేశ్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. అయితే దీనిపై ఎరిక్సన్ సంస్థ ఆర్బిట్రేషన్ కోర్టుకు వెళ్లింది. తమ బకాయిలు చెల్లించకుండా ఆస్తులు విక్రయిస్తున్నారని ఆరోపించింది. దీంతో అనుమతులు లేకుండా రిలయన్స్ కమ్యూనికేషన్స్ ఆస్తులు అమ్మరాదని ఆర్బిట్రేషన్ కోర్టు ఆదేశించింది.

దీంతో ఆర్బిట్రేషన్ తీర్పుపై ఆర్‌కామ్ బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. అక్కడ కూడా సంస్థకు నిరాశే ఎదురైంది. ఆస్తులు విక్రయించకుండా హైకోర్టు స్టే విధించింది. తాజాగా ఈ కేసు సుప్రీంకోర్టు పరిధిలోకి వచ్చింది. కాగా స్టే ఎత్తి వేసేందుకు సర్వోన్నత న్యాయస్థానం కూడా నిరాకరించడంతో ఆర్‌కామ్ మళ్లీ చిక్కుల్లో పడింది. ఇదిలా ఉండగా తీర్పు నేపథ్యంలో ఆర్‌కామ్ షేర్లు భారీగా నష్టపోతున్నాయి. మధ్యాహ్నం 1.45 గంటల సమయానికి సంస్థ షేరు విలువ దాదాపు 5 శాతం మేర పడిపోయింది.

# బీజేపీకి దీటైన ఫ్రంట్ : శరద్ యాదవ్



న్యూఢిల్లీ : మతతత్త్వ బీజేపీపై పోరాడేందుకు జనతా దళ్ యునైటెడ్ మాజీ ఎంపీ శరద్ యాదవ్ సన్నాహాలు చేస్తున్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలకు ముందే మహా కూటమిని ఏర్పాటు చేయగలమనే ధీమా వ్యక్తం చేశారు. మతతత్త్వ భారతీయ జనతా పార్టీని ఎదుర్కోనాలంటే సాంఘిక న్యాయం కోసం పోరాడటం ఒక్కటే సరైన మార్గమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలను సమైక్యపరచడమే తన ఏకైక లక్ష్యమని చెప్పారు.

దేశంలో అతి పెద్ద పోరాటం సాంఘిక న్యాయం కోసం మాత్రమే. బీజేపీ వ్యాపింపజేస్తున్న మతతత్త్వాన్ని ఇదొక్కటే ఆపగలదు. నేను దేశవ్యాప్తంగా పర్యటిస్తాను, ప్రజలను కలుస్తాను. 2019నాటికి బీజేపీకి వ్యతిరేకంగా మహా కూటమి వస్తుందని ఆశిస్తున్నాను అన్నారు. బీజేపీ సిద్ధాంతం మతపరమైనది కావడంతో తాను ఆ పార్టీకి వ్యతిరేకంగా పార్టీలను సమైక్యపరిచేందుకు కృషి చేస్తున్నానన్నారు. తాను ఎన్డీయే కన్వీనర్‌గా ఉన్నపుడు అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీ నాయకత్వంలో ఉండేదని, దానికి జాతీయ ఎజెండా ఉండేదని చెప్పారు. ఇప్పుడు అటువంటి ఎజెండా లేకుండాపోయిందని తెలిపారు. ప్రస్తుతం విభజించడమే ఎజెండాగా మారిందన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజలను మతం పేరుతో విభజిస్తోందని ఆరోపించారు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గుడుల చుట్టూ తిరుగుతూ రాజ్యాంగ విరుద్ధ ప్రకటనలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

# మైనారిటీల నిర్మూలనకు జీహాదీలు-సైన్యం కుమ్మక్కు

వాషింగ్టన్ : పాకిస్థానీ ఉద్యమకారుడు నదీమ్ నుస్రత్ సంచలన ఆరోపణ చేశారు. తన దేశంలోని అల్ప సంఖ్యాక వర్గాల వారిని పూర్తిగా నిర్మూలించేందుకు తన దేశ సైన్యం జీహాదీ ఉగ్రవాద సంస్థలతో కుమ్మక్కయిందని ఆరోపించారు. మరోవైపు భారతదేశంతో పాకిస్థాన్ సైన్యం శత్రుత్వ వైఖరి వెనుకనున్న కారణాలను కూడా విశ్లేషించారు. ఆయన పాకిస్థాన్‌లోని ఎంక్యూఎం పార్టీ కన్వీనర్ కూడా. ఆయన ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నారు.

కొన్ని దశాబ్దాల నుంచి పాకిస్థాన్ సైన్యం అత్యంత తీవ్ర స్వభావాన్ని సంతరించుకుందని నుస్రత్ ఆరోపించారు. దేశంలోని ఉద్యమకారులు, మైనారిటీలపై దాడులు చేయించడానికి జీహాదీ సంస్థలకు మద్దతిస్తోందని తెలిపారు.

పాకిస్థాన్ సైన్యం ఉనికి భారతదేశంతో శత్రుత్వంపై ఆధారపడి ఉందన్నారు. భారతదేశంతో శత్రుత్వం లేకపోతే పాకిస్థాన్ సైన్యం తన ఉనికిని సమర్థించుకోవడం సాధ్యం కాదన్నారు. రాజకీయాల్లో సైన్యం జోక్యం కొనసాగినంత కాలం ఇరు దేశాల మధ్య సత్సంబంధాలు సాధ్యం కావన్నారు.

## ఏపీలో అల్లర్లకు కుట్ర: శివాజీ

అమరావతి: బీహార్, ఒడిశా మనుషులతో ఏపీలో అల్లర్లకు కుట్ర పన్నుతున్నారని, సోషల్‌మీడియాలో అధికార పార్టీపై దుష్ప్రచారం ఆపరేషన్‌లో భాగమేనని నటుడు శివాజీ వ్యాఖ్యానించారు. కొన్ని ఒత్తిళ్లతో కొత్త నాయకుడిని కేంద్రమంత్రిగా పంపేలా పథకం రూపొందించారని విమర్శించారు. ఓ జాతీయపార్టీ నేతను ఏపీకి సీఎం చేయాలని ప్లాన్ చేస్తున్నారని శివాజీ అనుమానం వ్యక్తం చేశారు. ఓ ముఖ్యనాయకుడిపై దాడికి గుంటూరు, హైదరాబాద్‌లో రెక్కీ నిర్వహించారని, ముఖ్యనేతపై ప్రాణహానీ లేకుండా దాడిచేయాలని ప్లాన్ చేశారని ఆయన చెప్పారు.

రాయలసీమలోని ఓ ముఖ్యకుటుంబం.. దాడి చేయించిందని నమ్మించేందుకు యత్నిస్తోందని శివాజీ ఆరోపించారు

## కవి సమయం

### సజ్జన సాంగత్యం

గంగానది జన్మాంతర పాపమును  
చంద్రుడు శారీరక, మానసిక తాపమును  
కల్పవృక్షం దారిద్రమును  
తీర్థక్షేత్ర దర్శనం మానసిక క్లేశమును  
హరించి పవిత్రతలను చేకూర్చగా  
సత్పురుష సాంగత్యం  
పాప, దైన్య,తాపములను  
సమూలంగా హరించివేయును  
దర్శించినంతనే ఫలితమును  
ఒనరించును సాధు సమాగమం  
దుస్సాంగత్యం అగ్నితో సమానం  
సత్సాంగత్యం నీరు వంటిది

...కవితా రచన  
సి.ప్రతాప్  
సెల్ ఫోన్ నెం: 90636 22665

# పంచాంగం

మాసం : ఛైత్ర; తిథి: షష్ఠి మ.12.10; రోహిణి సా.5.07; ఉ.వ.9.32ల 1.03; రా.వ.10.22ల 1.52.

శుక్రవారం 23-03-2018

a **మేషం :** విద్యార్థులకు కోపం తారాస్థాయికి చేకూరుతుంది. కంట్రోల్ చేసుకోవడం వల్ల బంధు మిత్రులతో గుర్తింపు లభించగలదు. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. కీలకమైన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టనష్టాలు ఎదుర్కొంటారు. వాహనం నడుపుటలో మెలకువ అవసరం.

b **వృషభం :** ప్రముఖులు, సన్నిహితుల కలయిక సాధ్యంకాదు. నిరుద్యోగయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఆత్మీయులకు విలువైన బహుమతులు అందిస్తారు. ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు.

c **మిథునం :** అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, జాయింటు వ్యాపారస్తుల శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. గతంలో విడిపోయిన భార్యాభర్తలు తిరిగీ కలిసే అవకాశం ఉంది. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు లాభదాయకం.

d **కర్కాటకం :** మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. ఉద్యోగం చేయు స్త్రీలకు దూరప్రాంతాలకు బదిలీలు అవుతాయి. శస్త్ర చికిత్స చేయునప్పుడు వైద్యులకు ఏకాగ్రత అవసరం. కార్మికులకు, ప్రైవేటు సంస్థలందు పనిచేసే క్రింది ఉద్యోగస్తులకు తగిన గుర్తింపు లభిస్తుంది.

e **సింహం :** సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాల గూర్చి తగాదాలు రావచ్చు. ప్రముఖుల ద్వారా ఉద్యోగస్తులు కొత్త పనులు చేపడతారు. కుటుంబంలో ఒకరి ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనువైన సమయం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది.

f **కన్య :** నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు ఓర్పు, నేర్పు ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి. బంధుమిత్రులతో కీలకమైన విషయాలు చర్చలు జరుపుతారు. ఖర్చులు ప్రయోజనకరం.

g **తుల :** కొన్ని ముఖ్యమైన విషయాల్లో పట్టువిడుపు ధోరణితో వ్యవహరించటం మంచిది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్‌లకు సంతృప్తి, ప్లీడర్లకు చికాకులు తప్పవు. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారులకు మందకొడిగా ఉంటుంది. పారిశ్రామిక, కార్మిక సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. మీ శత్రువులే మీకు మిత్రులై సహాయ, సహకారాలను అందిస్తారు.

h **వృశ్చికం :** ఉత్తర ప్రత్యుత్తరాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారులకు ఆశించినంతగా పురోభివృద్ధి ఉండదు. ఉద్యోగస్తులు పదోన్నతి కోసం చేసే యత్నాలు కొంతవరకు సఫలం అవుతాయి. ప్రయాణాలు, ఇతర కార్యక్రమాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలకై చేయు ప్రయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి.

i **ధనుస్సు :** స్త్రీలకు అలం కరణలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. ఉద్యోగస్తులు తోటివారి నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ఒక ముఖ్య విషయమై న్యాయసలహా పొందవలసి వస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి శుభదాయకం. ప్రైవేటు సంస్థల్లోని వారికి ఊహించని మార్పులు సంభవిస్తాయి. ప్రేమికులు శుభవార్తలు వింటారు.

j **మకరం :** గృహంలో మార్పులు, చేర్పులకై చేయు ప్రయత్నాలు వాయిదా పడతాయి. కుటుంబీకుల ఆరోగ్యంలో శ్రద్ధ వహిస్తారు. ఒక విషయంలో మీ జీవిత భాగస్వామి సలహా పాటించటంవల్ల కలసి రాగలదు. ఉపాధి పథకాల దిశగా నిరుద్యోగుల ఆలోచనలు ఉంటాయి. విదేశీయాన యత్నా లలో ఆటంకాలు తొలగిపోగలవు. పరోపకారానికి పోయి సమస్యలు తెచ్చు కోకండి.

k **కుంభం :** ఉద్యోగస్తులు అధికారులతో ఏకీభవించలేరు. ఏజెంట్లకు, బ్రోకర్లకు పురోభివృద్ధి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో ప్రతికూలతలు, చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆశీస్తులు మీకు మెండుగా లభిస్తాయి. ఇది సుఖపడే మార్గం అని రెడీమేడ్‌గా ఎక్కడా ఉండదు. మన మనస్సును బట్టి... మనలను బట్టి వుంటుంది.

L **మీనం :** మిత్రుల నుండి ఒక ముఖ్య సమాచారం అందుకుంటారు. విద్యార్థినులు పట్టుదలతో శ్రమించిన సత్ఫలితాలు సాధించగలరు. క్రయవిక్రయాలు సామాన్యం. కొత్త కొత్త వ్యాపార రంగాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి.

# స్థల పురాణం



అర్జునునితో మల్లయుద్ధము చేసిన ఈశ్వరుడు కావున మల్ల ఈశ్వరుడు మల్లేశ్వరుడైనాడని, మల్లికాసుమాలచే పూజించబడటం వలన మల్లిఈశ్వరుడు మల్లీశ్వరుడైనాడని ఒక ఐతిహ్యం. మహిషా సురమర్దినిగా ఇందకీలాద్రిపై నున్న కనకదుర్గ అష్ట బాహువులతో వివిధ ఆయుధ ధారిణియై మనకు దర్శనమిస్తోంది. దీనికి ఆధారంగా దేవీభాగవతంలో ఒక కథ కన్పిస్తోంది. శుంభ నిశుంభులను రాక్షసులు శివుని మెప్పించి పురుషుని వలన మరణం లేకుండా వరం పొందుతారు. ఆ వర గర్వంతో దేవతలను యజ్ఞ హవిస్సులను సైతం హరించసాగారు. దేవతలు వెళ్లి శివునితో మొరపెట్టుకున్నారు . శివుని అర్థబాగమైన గౌరి తన శరీరమునుండి ఒక స్త్రీమూర్తిని అవతరింపజేసింది ఆమె పేరు కౌశిక. ఆమె సౌందర్యా నికి మోహితులై తమను పెళ్లి చేసుకోవలసిందిగా కౌశిక వద్దకు రాయబారం పంపించారు శుంభ నిశుంభులు. యుద్ధంలో తనను ఓడించిన వారినే వివాహం చేసుకుంటానన్నది కౌశిక. ఆ యుద్ధంలో రాక్షస సేనానాయకులైన ధూమ్రలోచనుడు, చండముండులను సంహ రించి, ఉగ్రరూపిణియై ప్రచండదుర్గగా శుంభనిశుం భులను సైతం మట్టుపెట్టింది తల్లి.

ఇంద్రకీలాద్రిపై వెలసిన ఆ ఉగ్రరూపిణిని దర్శించడానికి దేవతలు కూడ భయపడుతుంటే ఆదిశంకరులు శ్రీ చక్ర స్థాపన చేసి ఆమెలోని రౌద్రకళలనన్నింటిని వేరొకమూర్తిలోకి ఆవాహన చేసి శాంత మూర్తిగా మార్చి మల్లేశ్వరునితో శాంతి కళ్యాణం జరిపించారని ఆనాటి నుండి ఆమె కనకదుర్గయై భక్తులను కాపాడుతోందని స్థల పురాణం చెబుతోంది.

**ఆలయ ప్రత్యేకత :** ఇంద్ర కీలాద్రిపై వెలసిన కనకదుర్గ స్వయంభువు. ఈమె అష్టభుజాలు కలిగి,శంఖ చక్ర గదా ఖడ్గ పాశ భిండి వార త్రిశూలాది ఆయుధాలను ధరించి అభయహస్తంతో మహిషాసుర మర్ధనిగా మనకు దర్శనమిస్తోంది. ఈవిడ మహిషాసుమర్ధని అయితే దుర్గమ్మ ఎక్కడ అని వెతుకులాడే భక్తకోటికి మన పూర్వీకులు ఒక నమ్మకాన్ని ప్రచారం చేశారు. ఇంద్రకీలాద్రి పైనే గుహల్లో ఎక్కడో కనకదుర్గాదేవి మూర్తి ఉందని, ఆమెను నిత్యం యోగులు ఋషులు యక్షులు కిన్నెరులు దేవతలు సేవించుకుంటూ ఉంటారని మహిషా సురమర్ధని ప్రథమ ద్వారం కాగా రెండవద్వారం వద్ద చింతా మణి దుర్గాదేవి దర్శనం లభిస్తుందని చెబుతున్నారు.

ఈ విధమైన వాదనే వేదాద్రి యోగానందనరసింహస్వామి విషయం లోను విన్పిస్తోంది. స్వామివారు గుహలో ఉన్నారని నేను వెళ్లి వచ్చా మని వయోవృద్ధులై మరణించబోతూ నాతో చెప్పిన వాళ్లున్నారు. మరికొన్ని ప్రముఖ దేవాలయాల్లో కూడ ఇటువంటి వాదనలు విన్నాము. వీటిని స్థూలంగా విశ్లేషిస్తే మంత్రద్రష్టలు ఉపాసనాపరులైన మనపూర్వీకులు అనేక వేరువేరు కారణాల వలన మూలమూర్తులను మరుగుపరచి ప్రతిష్ఠామూర్తులలో మూలరూపశక్తులను ఆవాహన చేసి మనకందించారేమో ననిపిస్తోంది. ఇది విషయాంతరము... చర్చనీయార్హము. సింహ వాహనారూఢయైన మహిషాసురమర్ధనిగా కనకదుర్గమ్మ కొలువు తీరివుంది. ఆమెకు ఎడమ వైపు శ్రీచక్రం ప్రతిష్ఠించబడింది. ధుర్గామల్లేశ్వర స్వామి వార్లకు జరిగే పూజలన్నీ ఈ శ్రీచక్రానికే జరుగుతాయి. ప్రక్కనే గణపతి విగ్రహం దర్శనమిస్తుంది. విజయవాడ శక్తి ప్రధానక్షేత్రమైప్పటికి ఇచ్చట శాక్తేయ విధానంలో ఆరాధన జరగటం లేదు. ఇది ఇక్కడి ప్రత్యేకత. మహిషాసురుడనే రాక్షసుని సంహరించిన ఆదిశక్తి మహిషాసుర మర్ధనియైంది.ఆ కథ ఇలా ఉంది. దితి రాక్షసుల తల్లి. తనసంతా నాన్నిఇంద్రుడు మట్టుపెడుతుండటంతో ఇంద్రుని చంపగలిగిన కుమారుని కోసం సుపార్శుడనే ముని ఆశ్రమం ప్రక్కగా దితి ఘోరతపస్సు

## సంకీర్తన



ప్రారంభించింది. ఆమె తపస్సువేడికి కోపగించిన సుపార్శుడు నీకు మహిషుడు పుడతాడని శపించాడు. ఆమెకు ప్రత్యక్షమైన బ్రహ్మ సైతం ముఖము మహిషమై మిగిలిన శరీరం నరరూపంతుండే కుమారుణ్ణి ప్రసాదించాడు. మహి షుడు తపస్సు చేసి శివుని మెప్పించి మరణం లేకుండా వరాన్ని కోరాడు. పుట్టిన వానికి మరణం తప్పదు అన్నాడు శివుడు. అయితే మగ వానితో మరణం లేనట్లు వరం పొందాడు మహిషుడు. మహిషుని ఆగ డాలను భరించలేని దేవతా గణం తమ నారీ తేజాలనన్నింటిని ఒక్క చోట చేర్చి ప్రార్థించారు.

ఆ తేజస్సు నుండి ప్రచండ శక్తి ఆవిర్భవించి మహిషాసురుని మట్టుపెట్టి మహిషా సురమర్ధ నియై పూజలందు కుంటోంది. ఇది ఒక స్థలపురాణం.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

### ప్రపంచ నీటి దినోత్సవ సందర్భంగా

# గీతం మెడికల్ విద్యార్థుల ర్యాలీ




విశాఖపట్నం : ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జమ్‌సర్ ) వైద్య విద్యార్థుల ఆద్వర్యంలో స్థానిక ఆర్‌కె బీచ్ వద్ద నుంచి వైఎమ్‌సిఎ వరుకు ర్యాలీని గురువారం నిర్వహించారు.దాదాపు 300 మంది వైద్య విద్యార్థులు పాలోన్న ఈ ర్యాలీని జమ్‌సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.పి.రావు, జిమ్‌సర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్యామ్ ప్రసాద్ ప్రారంభించారు. నీటి వనరులను సంరక్షించండి- జీవితాన్ని కాపాడుకోండి, నీరు లేక పోతే -జీవితం లేదు అనే నినాదాలతో విద్యార్థులు ర్యాలీ అద్యంతం నినాదాలు చేశారు.

నీటి వనరుల పై చైతన్యానికి ఈ ర్యాలీని నిర్వహించినట్లు జిమ్‌సర్ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## నర్సీపట్నంలో బిఎస్ఎన్ఎస్ ఎంప్లాయస్ యూనియన్ వార్షికోత్సవం

నర్సీపట్నం : నర్సీపట్నంలో బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ 17వ వార్షికోత్సవాన్ని సోమవారం బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో బ్రాంచ్ అధ్యక్షులు ఆర్.లోవరాజు మాట్లాడుతూ బిఎస్-ఎస్ఎల్ ప్రభుత్వ రంగ సంస్థగా ఏర్పడిన తర్వాత ఎంప్లాయీస్ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ 2001 మార్చి 22న 8 యూనియన్‌లతో కలిపి బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్‌గా ఆవిర్భవించిందన్నారు. బిఎస్ఎన్ఎల్‌ని నిర్వర్యం చేసి ప్రైవేటుపరంగా చేయాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ మనుగడకు ఇచ్చిన హామీలన్నిటిని నీరుగారుస్తుందన్నారు. ప్రైవేటు టెలికాం కంపెనీలకు మాత్రం అనుకూల విధానాలు ప్రభుత్వం అనుసరిస్తూ వచ్చిందన్నారు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఉద్యోగుల యొక్క ఆర్థికపరమైన అంశాలు, ప్రమోషన్లు పరి ష్కరిస్తూ ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని ఘనీనయంగా పెంచడం జరిగిందన్నారు. దీన్ని గుర్తించిన ఉద్యోగులు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయస్ యూనియన్‌కి వరుసగా పట్టం కడుతూ వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి కెవి.రమణ, బ్రాంచ్ ఉపాధ్యక్షులు ఎం.అప్పలనాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్.అప్పారావు, కోశాధికారి ఆర్.సత్తిబాబు, ఎల్ఎస్‌సి రాజు, కెఎస్ఎన్.రాజు, ఆడిటర్ పి.రమణశ్రీ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంర్లు సిహెచ్‌విఎకస్ఎన్.రాజు, ఎం.దేముడు పాల్గొన్నారు.



వేడుకలు నిర్వహిస్తున్న బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

## దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో శిక్షణా తరగతులు ప్రారంభం



సబ్బవరం: దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో కొత్తగా నియమితులైన జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యులకు, జిల్లా ప్రొబిషన్ అధికారులకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా తరగతులు గురువారం ప్రారంభ మయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, జువైనల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు, మహిళా శిశు సంక్షేమశాఖ, ఆంధ్రప్రదేశ్ జ్యూడీషియల్ అకాడమీ, యునిసెఫ్, దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంవారు సంయుక్తంగా శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా బాలలు సంక్షేమశాఖ జాయింట్ డైరక్టర్ ప్రసాద్ మూర్తి బాలల పరిరక్షణ సభ్యులు కీలక పాత్ర వహించారని కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.కేశవరావు మాట్లాడుతూ కొత్తగా నియమితులైన జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ బాలల పరిరక్షణలో విధి విధానాలతో వారి యొక్క అధికారాలు, విధులు, బాధ్యతలు గూర్చి తెలుపుతూ చట్ట అతిక్రమాలకు పాల్పడిన పిల్లలు ఈ బోర్డు ముందుకు వచ్చినప్పుడు వారిని చట్టానికి అనుగుణంగా మార్చేందుకు వారి నడవడికను మార్చే క్రమంలో ఈ సభ్యులు ఎదుర్కొనే సమస్యలను ఏవిధంగా ఎదుర్కొవచ్చో వివరించేందుకు ఈ కార్య క్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,

వారి యొక్క పాత్ర సమర్ధవంతంగా నిర్వహించినప్పుడే బాలల పరిరక్షణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కో-ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న రిజిస్ట్రార్ డా.దయానందమూర్తి సభికులను ఉద్దేశించి ప్రసంగించారు.

## విజయనగరం బార్ అసోసియేషన్‌కు ఎన్నికలు

విజయనగరం : జిల్లా కేంద్రంలోని న్యాయవాదుల సంఘం ఎన్నికలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో విజయనగరం బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు జరగనున్నాయి. ఈమేరకు ఇప్పటికే న్యాయవాదుల సంఘం సభ్యుల సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. న్యాయవాదుల సంఘంలో సభ్యులైన న్యాయవాదులు నుంచి రెన్యువల్ రుసుమును వసూళు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. వాస్తవానికి బార్ అసోసియేషన్‌కు ఏడాదికి ఒకసారి కార్యవర్గం ఎంపిక జరుగుతుంది. గతంలో కార్యవర్గ ఎంపికలో ఏకగ్రీవానికి ప్రాధాన్యత ఇచ్చేవారు. అయితే ఈసారి స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికలతో ముడి పడిన నేపథ్యంలో ఎన్నిక తప్పడం లేదు. ఇటీవలనే సమావేశమైన న్యాయవాదులు ఏప్రిల్‌లో ఎన్నికలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఇప్పటివరకు కార్యవర్గానికి సంబంధించి ఎవరెవరు ఏ పదవులకు పోటీచేస్తారన్నదానిపై స్పష్టత లేదు. అయితే అధ్యక్ష స్థానానికి సంబంధించి మాత్రం ప్రస్తుతం ఇరువురు సీనియర్ న్యాయవాదులు పోటీపడుతున్నారు. న్యాయవాదులు కంటుభుక్త శ్రీనివాసరావు, ధవళ వెంకటరావులు అధ్యక్ష పదవులకి పోటీ చేయనున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు. మిగిలిన పదవులకు సంబంధించి ఇంకా ఎవరూ బయటపడలేదు. ఈనెలాఖరివరకు సభ్యత్వ రెన్యువల్ రుసుం చెల్లింపునకు గడువుతేదీగా నిర్ణయించారు. ఏప్రిల్ నెలలో ఎన్నికల అధికారులను నియమించి ఎన్నికల ప్రక్రియ చేపట్టే అవకాశాలు ఉన్నాయి.

## వైద్య శిబిరం ప్రారంభం


మాట్లాడుతున్న ఆనందకుమార్

యలమంచిలి రూరల్ : విశాఖ డెయిరీ యలమంచిలి యూనిట్ నారాయణపురం బిసిసి పరిధి దిమిలి కల్యాణం మండపంలో డెయిరీ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు విశాఖ డెయిరీ సిఇఒ ఆడారి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ డెయిరీ వారు ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో చేస్తున్నారన్నారు. అందులో ఇది ఒక భాగం అని చెప్పారన్నారు. రానున్న మందు రోజుల్లో మనిషికి సంబంధించి అవసరమైన ముఖ్యమైన వ్యాధుల దృష్ట్యా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. ఈ క్యాంపునకు 150 మంది పరీక్షలు నిర్వహించుకోగా అవసరమయ్యేవారికి కంటి పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. 30 మందికి కంటి ఆపరేషన్ అవసరమున్న వారికి శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి డాక్టర్ విజయలక్ష్మి వారిచే ఆపరేషన్స్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దిమిలి అధ్యక్షులు సగిరెడ్ల సన్యాసినాయుడు, తెరుమపల్లి అధ్యక్షులు గల్లా నూకునాయుడు, కుమ్మరాపల్లి అధ్యక్షులు గొల్లిబిల్లి సూర్యనారాయణ, యలమంచిలి యూనిట్ అసిస్టెంట్ మేనేజర్ జి.రాము, సూపర్‌వైజర్ బి.రామచంద్రనాయుడు, దిమిలి పిఎస్ తెరువుపల్లి, సోమలింగపాలెం, యల్లపురెడ్డినాయుడు, పశు వైద్యసిబ్బంది పాల్గొన్నారు


వైద్య శిబిరంకు హాజరైన కంటి రోగులు

### 24న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నర్సీపట్నం : ఈ నెల 24న నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 30న జరిగే మరిడిమాంబ అమ్మవారి పండగ దృష్ట్యా కౌన్సిల్ సమావేశం ఈ నెల ముందుగానే నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. చైర్ పర్సన్ అనిత అధ్యక్షన జరిగే ఈ సమావేశానికి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులంతా విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## చంద్రన్నభీమా పరిహారం పంపిణీ



భీమునిపట్నం : 22 వవార్డు లో ఇటీవల మరణించిన పుక్కల్ల అచ్చన్న భార్య రాజ్యలక్ష్మి కి చంద్రన్నభీమా పరిహారం క్రింద చంద్రన్నభీమా బాండు రూ. రెండు లక్షలు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా.నూకరాజు, అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పుక్కల్ల. లక్ష్మి కుమారి పి.ఎల్లయమ్మ,నరసింగరావు, మట్టా దేవి,ఎం వెంకటలక్ష్మి,వి.గరగయ్య కాసరపు .నాగరాజు, ఎం.సంజీవ్,గిడుతూరి శ్రీనివాసరావు, ,కోదండ,మురళి ,వి.దుర్గా భీమా మిత్ర పోతిన. వెంకటలక్ష్మి , జన్మభూమి కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నూకాలమ్మవారి మారువారం

భీమునిపట్నం : భీమిలి గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మవారి మారువారం మహోత్సవం కార్యక్రమం శుక్రవారం జరుగుతుందని ఆలయ పూజారులు చౌదరి సత్యరాజు,చౌదరి వెంకటెష్ లు తెలిపారు. ఈ సందర్భంగా .ఉత్సవ కమిటీ అద్యక్షులు వాసుపల్లి.కొండ బాబు మాట్లాడుతూ పండుగ రోజుల్లో అమ్మవారి ని దర్శించు కోలేని భక్తులు ఈ మారువారం వచ్చి అమ్మవారి ని దర్శించుకొని పసుపు కుంకమలు ఇస్తారని,రాత్రి సంస్కృతి కార్యక్రమాలు జరుగుతాయని ఆయన అన్నారు.

## రేపు 'ఎవరిది' మూవీ ఫ్రీ లాంచ్

విశాఖపట్నం: వారాహి సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించిన 'ఎవరిది' మూవీ ఫ్రీ లాంచ్, స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ఈ నెల 24న నిర్వహిస్తున్నట్లు దర్శకుడు గీతా ప్రసాద్ అన్నారు. గురువారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సస్పెన్స్ థ్రిల్లర్ కథాంశంతో ఈ సినిమాను రూపొందించడం జరిగిందని అన్నారు. 24న పోర్టు సీతారామ కల్యాణ మండపంలో సాగరి ఓపెన్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నిర్మాత డాక్టర్ హరగోపాల్ మాట్లాడుతూ సస్పెన్స్ థ్రిల్లర్ కాన్సెప్ట్ అయినప్పటికి అంతర్లీనంగా సందేశం కూడా ఉంటుందని, రెండు గంటల పదినిముషాలపాటు, రెండు పాటలతో ఈ సినిమా రూపొందించడం జరిగిందని అన్నారు.

### నారాయణరాజుపేటలో

## దళిత తేజం కార్యక్రమం



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు గురువారం భీమిలి మండలం నారాయణరాజుపేటలో దళిత తేజం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొల్లి ముసలయ్య భార్య కొల్లి సన్యాసమ్మ కు రూ 2,00,000 చంద్రన్నభీమా బాండు ను ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అందజేసినారు. అలాగే భీమిలి మండలం కృష్ణంరాజుపేట గ్రామంలో శ్రీరాములువారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు గాడు వెంకటప్పడు ,మజ్జిపేట సర్పంచి వెంకట్రావు, లక్ష్మీపురం సర్పంచి తాతి నాయుడు, 4వ వార్డు ప్రెసిడెంట్ మన్యాల సోంబాబు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## హోదాపై టీడీపీ ప్రదర్శన



అనకాపల్లి : అనకాపల్లిలో తెలుగుదేశం పార్టీ హొదాపై నిరసన తెలియజేసింది. జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్సి బుద్ధ నాగజగదీష్ ఆధ్వర్యంలో ఈ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ప్రదర్శన ఏర్పాటు చేసారు. అనందరం నెహ్రుచౌక్‌లో ఏర్పాటు చేసిన, శిభిరంలో పాల్గొని నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా నాగజగదీష్, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేసారు. హొదా ఇచ్చేవరకు పోరాటం ఆగదన్నారు. చంద్రబాబునాయకత్వంలో హొదా వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఇప్పటికే ఢిల్లీలో తెలుగుదేశం పార్టీ ఎంపీలు పార్లమెంట్ ముందు వీరోచితపోరాటం చేస్తున్నారని అన్నారు. అలాగే పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మళ్ల సురేంద్ర, కాంద్రేగుల సత్యవతి, కొణతాల వెంకటరావు, ఎంపీపీ కొణతాల వెంకటసావిత్రి, కాంద్రెగుల విష్ణుమూర్తి, బొలిశెట్టి శ్రీనివాసరావు, గుత్తా ప్రభాకరచౌదరి, ఎంపీ అవంతి సోదరుడు మహేష్, తదితరులు ప్రసంగించారు. చిత్తశుద్ధితో చంద్రబాబు చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### చురుగ్గా కస్తూర్భా అదనపు గది నిర్మాణం

రోలుగుంట : స్థానిక కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం అదనపు గదుల పనులు జోరుగా సాగుతున్నాయి. ఆర్‌ఎంఎస్ఎ నిధులు నుంచి రూ.10.44 లక్షలు మంజూరు చేశారు. వీటితో కాంట్రాక్టర్ పనులు చేపడుతున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని విద్యార్థినులు కోరుతున్నారు.

# ఆంధ్రుల ఆశ-శ్వాస ప్రత్యేక హొదా




విజయనగరం: ఐదుకోట్లమంది ఆంధ్రుల ఆశ-శ్వాస ప్రత్యేక హొదాయని, దానిని సాధించే వరకు విశ్రమించేదిలేదని, ఇటువంటి పోరాటాలు కొనసాగుతునే ఉంటాయని జిల్లా వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) స్పష్టం చేశారు.రాష్ట్రానికి పత్యేకహొదా-విభజన హామీల సాధన సమితి అద్వర్యములో గురువారము స్థానిక ఎత్తుబ్రిడ్జి వద్ద గల రాజీవ్‌స్కేర్ వద్ద జరిగిన జాతీయ రహదారుల దిగ్భంధన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఇతర రాష్ట్రాలతో సమానంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే ప్రత్యేకహొదా ఒక్కటే మార్గమని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆయన మార్గంలోనే జిల్లాలో గల వైసిపి శ్రేణులంతా ప్రత్యేక హొదాసాధనకు పోరాడుతున్నామన్నారు.ప్రత్యేకహొదా వస్తే నిరుద్యోగులు, యువకులుకి ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని, అటువంటి పరిస్థితులు తన కవసరం లేదన్నట్లు చంద్రబాబునాయుడు హొదాకు బదులు ప్రత్యేక ప్యాకేజీ మార్గాని ఎంచుకున్నారని శ్రీనివాసరావు అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకహొదా నినాదం మిన్నంటడంతో చంద్రబాబు మాటమార్చి హొదా అంటూ ద్వంద్వ విధానాలకు పాల్పడడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని శ్రీనివాసరావు విమర్శించారు. సి.పి.ఐ. నాయకులు, సాధన సమితి ప్రతినిధి పి.కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రత్యేక హొదా విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెండు నాలుకల దోరణిని ప్రదర్శిస్తున్నారని, దీనిని ప్రజలు గమనిస్తున్నా రన్నారు. కేంద్రంలోగల బి.జె.పి. ప్రభుత్వం ఆంధ్రుల ఆత్మ గౌరవానికి భిన్నంగా వెళ్తుందని ప్రజలు ఆ ప్రభు త్వానికి రాష్ట్ర ప్రభు త్వానికి తగిన బుద్ధి చెబుతారని కామేశ్వరరావు హెచ్చరించారు. సి.పి.ఎమ్.జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ బి.జె.పి. ప్రభుత్వం అహంకార పూరిత ఆలోచనతో రాష్ట్రానికి అన్యాయం చేస్తే తెలుగుదేశం ప్రభుత్వం రాజకీయ స్వార్థంతో ప్రజలను మోసగిస్తుందని దుయ్యబట్టారు. కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి మాట్లాడుతూ మాటతప్పని తమ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడూ ప్రజల పక్షమే నన్నారు. ప్రజలే ఊపిరిగా చేసుకొని వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని ఆమె అన్నారు.

హొదా సాధనే తమ పార్టీ ధ్యేయమని ఆమె పేర్కొన్నారు. విజయనగరం పార్లమెంటు పార్టీ అద్యక్షులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ మొదట నుండి వై.కా.పా. ప్రత్యేకహొదా మా హక్కు అంటూ పోరాడుతుందని, దీనిని సాధించి తీరుతామని ఆయన

### వైఎస్ఆర్ నాయకులు చినశ్రీను

ధీమావ్యక్తం చేశారు.అరకు పార్లమెంటు పార్టీ అద్యక్షులు ఎస్.పరీక్షిత్‌రాజు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల మనోభావాల ప్రకారం నడచు కుంటారని చంద్రబాబులా ఊసరవిల్లి రాజకీయాలు చేయరని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియరు నాయకులు పి.సాంబ శివరాజు, మాజీ ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, బడ్డుకొండ అప్పలనాయుడు, డి.సి.ఎం.ఎస్.చైర్మెన్ ఎస్.వి.రమణ రాజు, డిసిసిబి ఉపాధ్యక్షులు చనమల వెంకటరమణ, నియోజకవర్గ సమన్వయకర్తలు, అలజంగి జోగారావు, డా॥ సూర్యనారాయణ రాజు, వై.సిపి.సీనియర్ నేత యడ్ల రమణమూర్తి, వైసిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్,మార్‌ఫెడ్ డైరెక్టర్ కె.వి.సూర్యనారాయణరాజు, డిసిసిబి డైరెక్టర్ అంబళ్ల శ్రీరాములు నాయుడు, ఆర్‌ఇసియస్ చైర్మెన్ పొన్నాడ వెంకటరమణ, వలిరెడ్డి శ్రీను, జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు యడ్ల ఆదిరాజు, జిల్లా ఆమ్ ఆద్‌మి కన్వీనరు దయానంద్, త్యాడ రామకృష్ణ, జిల్లా అభివృద్ధివేదిక కన్వీనరు సన్ముఖరావు,వైసిపి ఎస్సీసెల్ నాయకులు జైహింద్‌కుమార్, ఆశపువేణు, ఎం.ఎల్.ఎన్.రాజు, మాజీ ఏ.ఎం.సి. చైర్మెన్ ఉప్పాడ సూర్యనారాయణ, మాజీ ఎం.పి.పిలు శీర అప్పల నాయుడు, వర్రి నర్సింహమూర్తి, డిఎల్‌డిఏ మాజీ చైర్మెన్ బంగారు నాయుడు, ఆల్తి అప్పలనాయుడు, బుగత అశోక్, రమణ, భాయిరమణమ్మ, కుమార్, సిపిఎం. నాయకులు రెడ్డి శంకరరావు, ఎమ్.శ్రీనివాస్, ఎస్.ఎఫ్.ఐ.నాయకులు కాంగ్రెస్ పార్టీనాయకులు బుంగ భానుమూర్తి, కరీం, ఖలీల్, డోల శ్రీనివాస్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు దయానంద్, టి..కోటీశ్వరరావు, జిల్లా అభివృద్ధివేదిక కన్వీనర్ షణ్ముఖరావు మరియు వైసిపి పట్టణ మరియు మండలం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాహిత్య సంపదను సంరక్షించుకోవాలి

## రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వర రావు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు

విశాఖపట్నం : సాహిత్య సంపదను సంరక్షించుకునే దిశగా యువత కృషిచేయాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు అన్నారు. గురువారం ఉదయం తెలుగు శాఖలో విశాఖ సాహితి-ఏయూ తెలుగు శాఖ సంయుక్తంఆ నిర్వహించిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డాక్టర్ కె.సాయి కమల రచించిన నవల' మురిపించే స్నేహాలు-పలికించే రాగాలు'ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞ కలిగిన డాక్టర్ కమల నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. విభాగంలో ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ విద్యార్థుల్లో నూతనోత్తేజాన్ని కలిగిస్తాయన్నారు. విభాగాధిపతి ఆచార్య ఎం.జయదేవ్ మాట్లాడుతూ సాహిత్యం జన్మత వస్తుందన్నారు. సృజనాత్మక ప్రక్రియలను అందరూ నిర్వహించలేరన్నారు. నవలా రచన ఇటీవల కాలంలో మదగమనం సాగిస్తోందన్నారు. విశాఖ సాహితి అధ్యక్షులు ఆచార్య కె.మలయ వాసిని మాట్లాడుతూ సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచే విద్య డాక్టర్ కమల సొంతమన్నారు. సంగీతంతో చికిత్స చేయడం, విభిన్న కళలలో ప్రావీణ్యం ఆమె ప్రతిభకు నిదర్శనమన్నారు. తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ వి.అరుణ కుమారి పుస్తక పరిచయం చేశారు. కార్యక్రమంలో సన్ మూర్తి తదితరులు ప్రసంగించారు. అనంతరం పుస్తక రచయిత డాక్టర్ కె.సాయి కమల తమ అనుభవాలను పంచుకున్నారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రహదారులు నిర్బంధము



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం-కత్తిపూడి జాతీయ రహదారిపై రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రత్తిపాడు వైసిపి సమన్వయ కర్త పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు గురువారం కత్తిపూడిలోని జాతీయ రహదారులను నిర్బంధించారు. ఈ కార్యక్రమంలో అన్నవరం వైసిపి టౌన్ ప్రెసిడెంట్ రాయవరపు.బాస్కరరావు, వైస్ ఎంపీపీ శెట్టిబత్తుల. కుమార్ రాజా, కొండపల్లి. అప్పారావు, సరమర్ల.మధుబాబు, బివిస్వీ ప్రసాద్, బత్తుల.రవికుమార్, బండారు.అర్జునరావు, తాటిపాక.కృష్ణ, రాయి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక హోదా- ఆంధ్రులహక్కు



అన్నవరం/తొండంగి : తూ.గో.జిల్లా తొండంగి మండలం శృంగవృక్షము గ్రామములో తొండంగి మండల అధ్యక్షుడు యడ్ల.బేతాళుడు ఆధ్వర్యంలో ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అనే నినాధంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు రోడ్డు పై బైటాయించి రాస్తా రాకో దిగ్బంధం చేసారు.ఈ సందర్భంగా యడ్ల.బేతాళుడు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఆంధ్ర ప్రజలకు చేసిన మోసం బడ్జెట్ లో మనకు చేసిన అన్యాయం ప్రత్యేక హోదా, ఇప్పటి వరకు మనకు కేటాయించిన నిధులు మన ప్రజలకు చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు మురారిశెట్టి.సత్యనారాయణ, జ్యోతుల.కాశి,బాబురావు,వెంకటరమణ, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఔషధ గుణాల నీరు పంపిణీ

విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉన్నత్ భారత్ అభియాన్‌లో ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నీటి ఆవశ్యకతను వివరిస్తూ, ప్రత్యేకంగా ఔషధ గుణాలు కలిగిన నీటిని పంపిణీ చేశారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, పాలక మండలి సభ్యులు ఆచార్య ఎం.ప్రసాద రావులు అతిధులుగా హాజరయ్యారు. కేంద్రం సంచాలకులు ఆచార్య పల్లం శెట్టి మాట్లాడుతూ నిద్రమత్తును వదిలించడానికి, బడలికను తగ్గించుటకు, ముఖమును కాంతి వంతంగా ఉంచడానికి ఈ ఔషధ గుణాలు కలిగిన నీరు ఉపయోగ పడుతుందన్నారు. నీటిని ఉచితంగా పంపిణీ చేశారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జాతీయ రహదారి దిగ్బంధం




అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం డిగ్రీ కళాశాల ఎదురుగా జాతీయ రహదారిపై ఎస్ఎఫ్ఐ విద్యార్థులు ప్రత్యేక హోదా కోరుతూ జాతీయ రహదారిపై వాహనాలను దిగ్బంధం చేసారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గంగా.సూరిబాబు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఒక్కరిపై ఒక్కరు భావ ద్వేషములు విడనాడి కలసి కట్టుగా ప్రత్యేక దాపై పోరాడాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థులు ఆనంద్,వరహాలు,జ్యోతి,స్వప్న,రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## *24.80 లక్షలు చింతలూరు నూకాంబికా జాతర ఆదాయం*

ఆలమూరు :- ఉభయగోదావరి జిల్లాల్లో ప్రసిద్ధిగాంచిన మండల పరిధి చింతలూరు నూకాంబికా జాతర మహోత్సవాలలో ఈ సంవత్సరం రూ.24,79,858/- ఆదాయం వచ్చినట్లు ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ వైట్ల శేషుబాబు, కార్యనిర్వహణాధికారి ఎ.ఎస్.జి.ఎల్. రామలింగం తెలిపారు. గురువారం జరిగిన హుండీ లెక్కింపుల్లో జాతర సందర్భంగా దర్శన టిక్కెట్లు, ప్రసాదములు, ఇతర పాటలు వగైరాలు నిమిత్తం వచ్చిన ఆదాయంగా వారు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ.1,93,771/- ఆదాయం పెరిగినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

## *జొన్నాడలో నీటి ఎద్దడి వున్న వరిపంటను పరిశీలించిన వ్యవసాయాధికార్లు*

ఆలమూరు :- మండల పరిధి జొన్నాడలోని నీటి ఎద్దడి వున్న వరిపంటను గురువారం జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు కె.ఎస్.వి. ప్రసాద్, ఆలమూరు ఏడిఏ సిహెచ్‌కెవి చౌదరి, మండల వ్యవసాయాధికారి కెవిఎన్ రమేష్‌కుమార్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి ఎద్దడిలో వున్న వరిపంటపై తీసుకోవల్సిన జాగ్రత్తలపై రైతులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓలు మనోహర్, శ్రీలక్ష్మి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక



అచ్యుతాపురం: మండలంలో కొండకర్ల జిల్లా పరిషత్ 1994-1995 బ్యాచ్ విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. గురువారం కొండకర్ల ఆవ వద్ద 22 ఏళ్ళ తరువాత విద్యార్థులందరూ కలుసుకోవడం చాలా ఆనందభరితులయ్యారు. ఈ సందర్భంగా అప్పటి అటెండర్‌గా పనిచేసిన ఎమ్.అప్పారావును సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తసాయిరామ్, పలివెల వెంకటరావు, కాసాల నాగేశ్వర్రావు, నీరుకుండి రాము, యాదగిరి లక్ష్మి, చీమలాపల్లి, ఆవసోమవరం, ఎర్రవరం, ఉప్పవరం గ్రామాలనుండి పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.

# "ప్రత్యేక హెూదా - ఆంధ్రుల హక్కు"



పెద్దాపురం : ప్రత్యేక హెూదా సాధన పోరాటంలో భాగంగా స్థానిక పాండవుల మెట్టవద్ద గల సూర్య ఇంటస్ట్రీస్ వద్ద పట్టణ జనసేన పార్టీ నాయకుడు తుమ్మల రామస్వామి బాబు ఆధ్వర్యంలో భారీగా జనసమీకరణ ధర్నా, రాస్తారోకోనిర్వహించారు. వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ తోట సుబ్బారావునాయుడు ప్రజా సంఘాలు, సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు కౌన్సిలర్ అరుణ, సిఐటియు అరుణ తదితరులు రాజమండ్రి రహదారిపై ధర్నా నిర్వహించారు. ప్రత్యేకహెూదా వచ్చేవరకు పోరాటం ఆగదని, ప్రత్యేకహెూదా ఆంధ్రుల హక్కు అని నినాదాలుచేశారు. రెండు గంటలపాటు సాగిన ఈ రాస్తారోకోతో రాజమండ్రి - కాకినాడ వైపు భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఎపిడబ్ల్యూజెఎఫ్ తరుపునకూడ విలేఖర్లు తమ మద్దతు తెలిపారు. అయితే అన్ని పార్టీలు కలిసి పోరాడితే బాగుండనని విడివిడిగా చేయడం ప్రజలకోసమా? పార్టీల కోసమా? అన్న చర్చ జరగడం గమనార్హం.

# ప్రత్యేక హెూదా పోరాటంలో భిన్న ధృవాలుగా పార్టీలు



పెద్దాపురం : రాష్ట్రంలో ప్రస్తుతం ప్రత్యేక హోదా సాధనకై ప్రజలు పోరాటాలు ప్రారంభించిన నేపధ్యంలో పెద్దాపురం పట్టణంలో టి.డి..పి., వైఎస్ఆర్‌సిపి, జనసేన పార్టీలు విడివిడిగా ధర్నాలు, రాస్తారోకోలు ప్రారంభించారు. మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు నిరసన దీక్ష ప్రారంభించారు. అయితే కొంతమంది టిడిపి నాయకులు దీక్షలో లేకపోవడం చర్చ నీయాంశంగా మారింది. ఈ నిరసన కార్యక్రమంలో ఎంపిపి గుడాలరమేష్, జడ్‌పిటిసి సుందరపల్లి శివ నాగరాజు, ఎలిశెట్టి నాని, తాళాబత్తుల సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలమూరులో టిడిపి ఆందోళన



ఆలమూరు : ప్రత్యేక హోదా సాధన సమితి పిలుపు మేరకు ఆలమూరులోని ప్రధాన రహదారి బస్టాండు వద్ద మండల టిడిపి ఆధ్వర్యంలో గురువారం ఆందోళన కార్యక్రమంలో భాగంగా ప్రధాన రహదారి దిగ్బందం చేసారు. ఈ సందర్భంగా ఎ.ఎమ్.సి. ఛైర్మన్ ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు), ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి, జెడ్‌పిటిసి దండంగి మమత, మాజీ ఎంపిపి, మాజీ జెడ్‌పిటిసిలు దండంగి రామారావు, రామానుజుల శేషగిరిరావు, వైయస్ ఎంపిపి గుత్తుల శ్రీనివాసు, సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్, మాజీ ఎ.ఎమ్.సి. వైస్ ఛైర్మన్ గొడవర్తి బాబి, ఆలమూరు సర్పంచ్ గంధం బంగారు బాబు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## *చలివేంద్రం ప్రారంభించిన అచ్యుతాపురం ఎస్ఐ*

అచ్యుతాపురం: మండల కేంద్రమైన అచ్యుతాపురం నాలుగురోడ్ల కూడలి నుండి అనకాపల్లి వెళ్ళే రహదారిలో చలివేంద్రం స్థానిక ఎస్ఐ డి.దీనబందు చేతుల మీదుగా ప్రారంభించారు. గురువారం అనకాపల్లి రహదారిలో గల సాయిరామ్ ఎలక్ట్రానిక్స్, ప్యారడైజ్ ఫ్యామలీ రెస్టారెంట్ వారి ఆధ్వర్యంలో ఎస్ఐ డి.దీనబందు చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో బాటచారులకు, ప్రయాణికులకు నీలు, మజ్జిక అందించి ద్రాహం తీర్చడం చాలా మంచిదని ఇలాంటి కార్యక్రమం నా చేతుల మీదుగా ప్రారంభించడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. వేసవికాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు యువకులు మరెన్నో చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు, గెంజి వెంకట్, కిరణ్, వడిశల మురళి, గెంజి రామకృష్ణ, వడిశల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ప్రజానాయకుడు కమిడి మృతి

## - ప్రముఖుల ప్రగాఢ సంతాపం - కమిడి విగ్రహాన్ని ఏర్పాటుచేయాలి

యానాం : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడె ప్రజానాయకుడు కమిడి మాధవ స్వామి (53) గుండెపోటుతో మృతిచెందారు. బుధవారం సాయంత్రం నాల్గున్నర గంటల సమయంలో కురసం పేట ఏటిగట్టు రోడ్డు మార్గంలో సుంకరపాలెం నుండి దరియాలతిప్ప వెళ్తుండగా అకస్మాతుగా గుండె నొప్పి రావడంతో మోటారు వాహనాన్ని స్టాండ్‌వేసి అక్కడికక్కడ కుప్పకూలిపోయారు ఇది గమనించిన పాసింజర్ ఆటో వాళ్ళు హుటాహుటిన యానాం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో విషయం తెలిసిన కుటుంబ సభ్యులు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి బోరున విలపించారు. ఆయన అకస్మాతుగా మృతి చెందడం పేద ప్రజలకు తీరని శోకం మిగిల్చిందని విలపించారు. ఉదయం లేచిన నాటినుండి నిద్రపోయే వరకూ ప్రజా సమస్యల పరిష్కారినికి తన వంతు కృషిచేసి కీర్తిగడించారు. గతంలో దరియాలతిప్పలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాట్లో పోలీసుతూటాలకు ఎదురునిల్చి ఎన్ని హింసలకు గురిచేసినప్పటికీ ఎదురొడ్డి పోరాడి విగ్రహం నెలకొల్పడంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఇటు తూర్పుగోదావరి జిల్లా, యానాంలలో ప్రజలతో అనుబంధం ఏర్పరుచుకొని వారి అభివృద్ధికి తనవంతు కృషి చేశారు. గత రెండు నెలల క్రితం ఆయన కాకినాడ అపోలాస్పత్రిలో గుండె జబ్బు చికిత్స అందించి వైద్యం పొందుతూ విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చినప్పటికీ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రజాసేవలో పాటుపడుతూ ఆయన మృతిచేందారు. ఈయన మృత్యువార్త తెలిసిన వెంటనే ఢిల్లీలో ఉన్న పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. కార్మికనేతగా మంచి గుర్తింపు పొందిన ఆయన మృతి చెందడం తనను కలచివేసిందన్నారు. మాటకు కట్టుబడి పదవులు లేకపోయినప్పటికీ అధికారులతో పనిచేయించే నాయకుడు అన్నారు. చిన్నతనం నుండి ఇద్దరం కలిసిమెలిసి చదువుకొని రాజకీయ జీవితంలో కూడా ఎన్నో పోరాటాలద్వారా రాజకీయాలలోకి వచ్చామన్నారు. కమిడి మాధవ స్వామి చూసి ఆయనలా పేరు తెచుకోవాలని రాజకీయలలోకి వచ్చానన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు. ముమ్మడివరం మాజీ ఎమ్మెల్యే ఎపి. సతీష్‌కుమార్, తాళ్లరేవు మాజీ ఎమ్మెల్యే దుమ్మేటి వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాది తాలరు, కాకినాడ జనరల్ ఆసుపత్రి సీనియర్ డాక్టర్ రమేష్‌చంద్ర, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ ఛైర్మన్ కాశీలక్ష్మణస్వామి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ గిడ్లచంద్రరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఎ సిరాజ్జున్, రిటార్డు ఆర్ఎఐ నామాడి అప్పారావులు తమ ప్రగాఢసంతాపాన్ని తెలియజేశారు.

జిల్లా, యానాం వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది తరలివచ్చి ఆయన మృతికి ప్రగాధ సంతాపాన్ని తెలియజేశారు. కమిడి మాధవస్వామి చేసిన సేవలకుగాను దరియాలతిప్ప ముఖ ద్వారంలో ఆయన విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేయాలని దరియాలతిప్ప వైద్య సంఘ మాజీ అధ్యక్షులు, ఫిషర్‌మేన్ కొపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు మల్లాడి సత్తిబాబు డిమాండ్‌చేశారు.

కులమతాలకు అతీతంగా అందరితో కలిసిమెలిసి వారియొక్క సమస్య లను పరిష్కారానికి తనవంతు కృషిచేశారన్నారు. దరియాలతిప్పలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాట్లో తీవ్రమైన పోరాటం చేసిన మహానాయకుడు అన్నారు. ఆయన అనారోగ్యానికి గురై గుండెపోటుతో మృతి చెందడం ప్రజలకు బాధాకరమన్నారు. ఆయన చేసిన సేవలను ప్రజలు ఎలా గుర్తించారో అలాగే ప్రభుత్వ అధికారులు గుర్తించి ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# హెూదా సాదించే వరకు పోరాటం ఆపేదిలేదు




రావులపాలెం : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా కల్పించాలంటూ అన్ని రాజకీయ పార్టీలు పార్టీలకతీతంగా గురువారం జాతీయ రహదారిని దిగ్బందనం చేసి కేంద్ర ప్రభుత్వంపై నిరసన తెలియజేసారు. ఎంతటి క్లిష్ట పరిస్థితులనైనా ఎదుర్కొని పోరాడి హెూదా సాదిస్తామని మాజీ మంత్రి ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు.

తెలుగుదేశం పార్టీ కొత్తపేట నియోజక వర్గ ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో జాతీయ రహదారి దిగ్బందనం చేసి కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇవ్వాలని దర్నా కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆకుల రామకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై దర్నా నిర్వహించారు.

# ప్రత్యేక హెూదా కోరుతూ ఏపీలో జాతీయ రహదారుల దిగ్బంధం





మొదటి పేజీ తరువాయి :

రైల్వేజోన్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ విశాఖలో అఖిలపక్ష నాయకులు జాతీయ రహదారిని దిగ్బంధించారు. మద్దిలపాలెం జంక్షన్‌లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. కేంద్రం ఇప్పటికైనా విభజన హామీలు నెరవేర్చకపోతే ఇది ప్రజా ఉద్యమంగా మారుతుందని నేతలు హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు జిల్లా తడ వరకు ఉన్న 16వ నంబర్ జాతీయ రహదారిని దిగ్బంధం చేసినట్లు వారు తెలిపారు. జాతీయ రహదారులపై వాహనాలను ఎక్కడికక్కడ అడ్డుకుని నిరసన తెలుపుతున్నారు. అటు అనంతపురం-బెంగళూరు జాతీయ రహదారిపైనా ఆందోళనకారులు రాస్తారోకో చేపట్టి వాహనాలను అడ్డుకుంటున్నారు. దీంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. కృష్ణాజిల్లా నందిగామలో ప్రత్యేకహోదా కల్పించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిని దిగ్భందం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోదీకి వ్యతిరరేకంగా డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ప్రత్యేకహోదా ఆంధ్రప్రదేశ్‌కు సంజీవని లాంటిదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి గత నాలుగేళ్లుగా ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. దీంతో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు ముందుజాగ్రత్త చర్యగా భారీ బందోబస్తుతో పర్యవేక్షిస్తున్నారు. ఏపి ప్రత్యేక హోదా కల్పించాలంటూ తెదేపా శ్రేణులు విజయవాడలో ఆందోళన నిర్వహించాయి. చెన్నై-కలకత్తా జాతీయ రహదారిపై రామవరప్పాడు కూడలి వద్ద తెదేపా యువనాయకుడు దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి, మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రత్యేక హోదా సాధించే వరకు తెలుగుదేశం పార్టీ ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేలా తమ నిరసనలు ఉంటాయని స్పష్టం చేశారు.


























# మానవ సేవే మాధవ సేవగా విశేష సేవలు అందిస్తున్న ఎన్‌టిఆర్ సేవా సమితి మరియు ఎమ్‌పిఎమ్ ట్రస్టు



సాగర్‌నగర్‌: రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి ప్రారంభించిన ఉచిత వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం తేది: 22-03-2018 న స్థానిక ఎవిఎన్ కళాశాల సమీపంలోని 23వ వార్డు సామాజిక భవనంలో ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం 150 మందికి దంత పరీక్షలు, 250 మందికి కంటి వైద్య పరీక్షలు, 100 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు, స్థానిక నాయకులు ఆళ్ల శ్రీనివాసరాబు, పి.వి.రామారెడ్డి, శంకరావు, దొరబాబు, కేదారి లక్ష్మీ, శివయ్య, రాంబాబు, బద్రం, చలం, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చైనాపై భారత వాయుసేన చీఫ్ సంచలన వ్యాఖ్యలు....



న్యూఢిల్లీ: చైనాతో పోల్చితే భారత వైమానిక దళమే (ఐఏఎఫ్) బలమైనదని ఐఏఎఫ్ చీఫ్ బీరేందర్ సింగ్ ధనోయా స్పష్టం చేశారు. డోక్లాం ప్రాంతంలో చైనా సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకుంటోందంటూ ఇటీవల భారత ఆర్మీ చీఫ్ ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలోనే బీరేందర్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. గతేడాది డోక్లాం వద్ద ఇరుదేశాల సైన్యాల మధ్య రెండు నెలలకు పైగా ప్రతిష్టంభన కొనసాగిన సంగతి తెలిసిందే.

ఇవాళ జరిగిన మీడియా సమావేశంలో ఐఏఎఫ్ చీఫ్ మాట్లాడుతూ... చైనాను నిలువరించగల సత్తా భారత వాయు దళానికి ఉంది. బడ్జెట్‌లో ఏమేం అవసరమో ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం.. అని పేర్కొన్నారు. కాగా తమ దేశానికి చెందిన ఒక్క అంగుళాన్ని కూడా వదలబోమంటూ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. బలమైన చైనాను నిర్మించే క్రమంలో సైనికులే తమకు సోపానాలు అంటూ జిన్‌పింగ్ చైనా ఆర్మీని ఆకాశానికెత్తేశారు.

## వీఆర్‌ఎస్‌కు మాజీ జేడీ లక్ష్మీనారాయణ దరఖాస్తు



ముంబయి: సీబీఐ పూర్వ జేడీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్‌ఎస్)కు దరఖాస్తు చేసుకున్నారు. తన దరఖాస్తును అనుమతించాలని కోరుతూ ఆయన మహారాష్ట్ర డీజీపీకి లేఖ రాశారు. ప్రస్తుతం మహారాష్ట్ర అదనపు డీజీగా ఆయన పనిచేస్తున్నారు.

అయితే, పదవీ విరమణకు ముందే ఆయన ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నదానిపై ఆసక్తి నెలకొంది.

అప్పట్లో వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసు, గాలి జనార్దన్‌రెడ్డి మైనింగ్ కేసుల వ్యవహారంలో సీబీఐ దర్యాప్తులో లక్ష్మీనారాయణ కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే.

## ఆధార్‌పై దృశ్యరూపక వివరణ ఇచ్చేందుకు సుప్రీం అనుమతి

దిల్లీ: ప్రభుత్వ పథకాలకు ఆధార్ అనుసంధానంపై సందేహాల నివృత్తి కోసం దృశ్య రూపక వివరణ ఇచ్చేందుకు విశిష్ట గుర్తింపు సాధికార సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారికి సుప్రీంకోర్టు అనుమతిచ్చింది. ఈ రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు దీనికి అనుమతిస్తూ జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. దృశ్యరూపక వివరణ తర్వాత ఆధార్ అనుసంధానంపై తమ సందేహాలతో ఓ ప్రశ్నావళిని రూపొందించుకోవాలని పిటీషనర్లను ఆదేశించింది. ఆధార్ ద్వారా వ్యక్తిగత సమాచారం వస్తుందని ఆందోళన వ్యక్తం చేయడం సహా దీని అమలుపై అనేక సందేహాలను లేవనెత్తుతూ పిటిషనర్లు సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

## పోలవరంపై బురద చల్లడం సబబా?: చంద్రబాబు



అమరావతి: పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయడం తన జీవిత ఆశయమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడి దాని నిర్మాణం చేపడుతుంటే బురద చల్లే కార్యక్రమాలు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. గురువారం ఆయన శాసనమండలిలో సాగునీటి ప్రాజెక్టులపై వివరణ ఇచ్చారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పోలవరం ప్రాజెక్టు కోసం పనిచేస్తుంటే దానిలో అవినీతి జరిగిపోతోందని, వ్యక్తిగత ప్రయోజనాలు ఉన్నాయంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. తానే రోజూ లాలూచీ పడలేదని స్పష్టంచేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్ర రైతాంగానికి గొప్ప భరోసా వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రతి రైతు ఆశగా చూస్తున్నాడని అన్నారు. కరవు వస్తే ఏమవుతుందనే ఆందోళనలో రైతులు ఉన్నారని, ఇది పూర్తయితే నీటి భద్రత వస్తుందన్నారు. పోలవరం పూర్తిచేయడంలో రాజీలేదన్నారు. పోలవరం కోసం ఇప్పటివరకు 13,201 కోట్లు ఖర్చు చేశామన్నారు. దేశంలో 16 జాతీయ ప్రాజెక్టుల్లో ఇప్పటిదాకా 11 ప్రాజెక్టుల పనులే ప్రారంభం కాలేదన్నారు. కేంద్రం చేపడితే పోలవరం త్వరగా పూర్తి కాదనే ఉద్దేశంతోనే బాధ్యతలు తీసుకున్నామని సీఎం వివరించారు. అంతే తప్ప తాను ఏరోజూ లాలూచీ పడలేదని సీఎం స్పష్టంచేశారు. దేశంలో డీపీఆర్ -1 పూర్తిగా ఖర్చుపెట్టిన ప్రాజెక్టు పోలవరమేనన్నారు.దీన్ని పూర్తిచేసేందుకు రాత్రింబవళ్లు పనిచేస్తున్నామని అన్నారు.

పోలవరంప్రాజెక్టు దేశ సంపదని, ఇందులో కుట్రలు చేయవద్దని సీఎం విజ్ఞప్తి చేశారు. తన సొంత నియోజకవర్గం కుప్పం కంటే పులివెందులకే ముందుగానీళ్లు ఇచ్చినట్టు తెలిపారు. పోలవరం ఆలస్యమవుతుందనే పట్టిసీమ చేపట్టామని, సవాల్‌గా తీసుకొని ఏడాదిలోపు దాన్ని పూర్తిచేసినట్టు సీఎం తెలిపారు. పట్టిసీమ ద్వారా రూ.2,500 కోట్లు విలువైన పంటలను కాపాడినట్టు చెప్పారు. పట్టిసీమ వల్ల గోదావరి డెల్టా ఎడారిగా మారుతుందని కొందరు రెచ్చగొట్టారని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. ఏదో అయిపోతుందని తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పోలవరంపై బురదజల్లే కార్యక్రమం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.

అన్ని వివరాలనూ ఆన్‌లైన్లో పెట్టామన్నారు. భూసేకరణ, పునరావాసం కేంద్ర ప్రభుత్వ బాధ్యతేనన్నారు.

# షమి మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడలేదు

## స్పష్టం చేసిన బీసీసీఐ



దిల్లీ: మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల నుంచి టీమిండియా పేసర్ మహమ్మద్ షమికి ఊరట లభించింది. అతడి భార్య హసీన్ ఆరోపణలు చేసినట్టు షమి ఎటువంటి మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడలేదని బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం చీఫ్ నీరజ్‌కుమార్ తేల్చారు. ఈ మేరకు నివేదికను బీసీసీఐకు సమర్పించారు. దీంతో షమికి బీసీసీఐ బి గ్రేడ్ కాంట్రాక్ట్‌ను పొందారు. ఇక షమికు వ్యతిరేకంగా బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం ఎటువంటి విచారణ చేపట్టబోదని నీరజ్‌కుమార్ వెల్లడించారు. కాంట్రాక్ట్ పొందడంతో షమి.. కే ఎల్ రాహుల్, ఉమేష్ యాదవ్, కుల్దీప్ యాదవ్, యజ్వేంద్ర చాహల్, హార్దిక్ పాండ్యా, ఇషాంత్ శర్మ, దినేష్ కార్తీక్ సరసన చేరారు.

షమి కాంట్రాక్టు విషయంపై బీసీసీఐ అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఈ నివేదికతో ఏప్రిల్ 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఐపీఎల్‌లో షమి దిల్లీ డేర్‌డెవిల్స్ తరపున ఆడేందుకు మార్గం సుగమమైంది. ఈ ఏడాది దిల్లీ డేర్‌డెవిల్స్ షమిని రూ.3కోట్లకు దక్కించుకుంది. మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు షమి పాకిస్థాన్‌కు చెందిన అమ్మాయి ద్వారా డబ్బులు తీసుకున్నట్లు అతడి భార్య హసీన్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై బీసీసీఐ పాలకుల కమిటీ విచారణ చేపట్టింది. బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం చీఫ్ నీరజ్‌కుమార్ నేతృత్వంలో ఈ విచారణ చేపట్టారు. ఆయన ఇచ్చిన రిపోర్టును పరిగణలోకి తీసుకొని షమి కాంట్రాక్టును ఇవ్వాలా వద్దా అనేది నిర్ణయిస్తామని బీసీసీఐ గతంలో ప్రకటించింది.

## సుష్మా స్వరాజ్‌కు కాంగ్రెస్ ఝులక్

న్యూఢిల్లీ : కేంద్ర విదేశాంగ శాఖా మంత్రి సుష్మాస్వరాజ్‌కు కాంగ్రెస్ పార్టీ ఝులక్ ఇచ్చింది. సుష్మాకు వ్యతిరేకంగా సభా హక్కుల ఉల్లంఘటన నోటీసులు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. గురువారం కాంగ్రెస్ సీనియర్ నేత అంబికా సోని ఈ విషయాన్ని వెల్లడించారు. ఐసిస్ చేతిలో బంధీలైన 39 మంది భారతీయ విషయంలో సుష్మా పార్లమెంట్‌ను, వారి బంధువులను మోసం చేశారు. ఇంతకాలం వారు బతికే ఉన్నారంటూ ప్రకటనలు చేస్తూ కుటుంబ సభ్యులను పక్కదారి పట్టించారు. అందుకే ఈ నోటీసులు అని అంబికా సోని తెలిపారు. రాజ్యసభలో ఈ తీర్మాన నోటీసులు ప్రవేశపెట్టనున్నట్లు అంబికా వెల్లడించారు. మరోవైపు కాంగ్రెస్ నేతలు శశిథరూర్, గులాం నబీ ఆజాద్‌లు విదేశాంగ శాఖపై మండిపడ్డారు. మరోవైపు కేంద్రం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తోందని అధ్యక్షుడు రాహుల్ గాంధీ ట్వీట్ చేసిన కొద్ది గంటల్లోనే.. ఈ నోటీసుల అంశం తెరపైకి రావటం విశేషం. కాగా, పంజాబ్‌కు చెందిన 39 మంది భారతీయ కూలీలు.. 2014లో ఇరాక్ రెండో అతిపెద్ద నగరం మోసుల్ లో కిడ్నాప్‌కు గురయ్యారు. ఇంతకాలం వారు క్షేమంగానే ఉన్నారంటూ ప్రకటనలు చేస్తూ వస్తున్న కేంద్రం.

## బుద్ధా వెంకన్న నోరు అదుపులో పెట్టుకో...

### - కొండా రాజీవ్ గాంధీ



విశాఖపట్నం : వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత అయిన వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి పైన అలాగే జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాజ్యసభ సభ్యులు అయిన విజయ్ సాయి రెడ్డి పైన బుద్ధా వెంకన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా రాజీవ్ గాంధీ తీవ్రంగా ఖండించారు. కాల్ మనీ ద్వారా విజయవాడలో అనేక మంది మహిళలను హింసించిన నీచుడివి నువ్వు అలాంటి నీకు జగన్ మోహన్ రెడ్డి పేరుని గాని విజయ్ సాయి రెడ్డి గారి పేరుని గని ఉచ్చరించే నైతిక అర్హలేదు అని కొండా రాజీవ్ గాంధీ మండిపడ్డారు. కాల్ మనీ కేసులలో మీ సోదరుడు అరెస్ట్ అయిన సంగతి అప్పుడే మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు. గత నాలుగేళ్లుగా మీ టీడీపీ ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా జగన్ గారి పై ఉన్న కేసులలో నిజముంటే ఈపాటికే ఏదయినా జరిగి ఉండాలి కానీ ఆలా కాకుండా మీరు అప్పటి కాంగ్రెస్ తో కుమ్మకై పెట్టించిన తప్పుడు కేసులు ఒకొక్కటిగా వీగిపోతూ వస్తున్నాయి అని అతి త్వరలోనే జగన్ గారు విజయ్ సాయి రెడ్డి గారు మీరు పెట్టించిన తప్పుడు కేసులు నుండి కడిగిన ముత్యంలా బయటకి వస్తారని. అప్పటిదాకా బుద్ధా వెంకన్న నోరు అదుపులో పెట్టుకోవాలని లేదంటే తగు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు కొండా రాజీవ్ గాంధీ.

## పంటపొలాల్లో ల్యాండైన హెలికాప్టర్



శ్రీకాకుళం: ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఓ హెలికాప్టర్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో హెలికాప్టర్ గురువారం అత్యవసరంగా శ్రీకాకుళం జిల్లాలో ల్యాండ్ అయింది. ఈ ఘటన శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం శారదాపురం సమీపంలో ఇవాళ మధ్యాహ్నం చోటుచేసుకుంది. కాగా హెలికాప్టర్ ఒడిశాలోని గోపాల్‌పూర్ నుంచి చెన్నై వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. అయితే హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ముగ్గురు సిబ్బంది సురక్షితంగా ఉన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## డెబిట్ కార్డులపై షాకిచ్చిన బ్యాంకులు

ముంబై : కేంద్ర ప్రభుత్వం ఓ వైపు నుంచి డెబిట్ కార్డు వాడకాన్ని పెంచుతూ ఉంటే.. మరోవైపు నుంచి బ్యాంకులు ఆ కార్డులకి షాక్‌లు ఇస్తున్నాయి. ఇష్టానుసారం డెబిట్ కార్డును వాడితే ఇక ఏ మాత్రం బ్యాంకులు ఊరుకోదలుచుకోవట్లేదు. అకౌంట్‌లో డబ్బు లేకపోయినా డ్రా చేయటానికి ప్రయత్నిస్తే.. అందుకనుగుణంగా ఛార్జీలు విధించేందుకు సిద్ధమయ్యాయి. కనీస నిల్వ లేకుండా డబ్బులు డ్రా చేయడానికి ప్రయత్నిస్తే.. మీ బ్యాంకు అకౌంట్ నుంచి రూ.17 నుంచి రూ.25లను డెబిట్ చేస్తోంది. ఉదాహరణకు.. మీ బ్యాంక్ ఖాతాలో వెయ్యి రూపాయలే ఉన్నాయనుకుండి, ఒకవేళ మీరు 1,100 స్వైప్ చేస్తే.. సరైన నగదు నిల్వ లేదనే సమాచారం వస్తుంది. ఇక నుంచి దాంతో పాటు కనీస నిల్వ లేకుండా డబ్బులు డ్రా చేయటానికి ప్రయత్నించినందుకు గాను, ఛార్జీ కూడా బ్యాంకులు వసూలు చేయబోతున్నాయి. దీనిలోనే జీఎస్టీ రేటు కూడా అప్లయ్ అయి ఉంటుంది. ఎస్‌బీఐ ఏటీఎం లేదా పాయింట్ ఆఫ్ సేల్ టర్మినల్ ద్వారా డెబిట్ కార్డు స్వైప్ ఫెయిల్ అయిన ప్రతీసారి రూ.17ను వసూలు చేయనుంది. అదేవిధంగా హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకులు రూ.25 ఛార్జీ వేయబోతున్నాయి.అయితే ఇప్పటి వరకు ఇలాంటి లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు లేవు. కొంతమంది బ్యాంకు ఖాతాల్లో ఎంత డబ్బు ఉందో తెలుసుకోకుండా.. డబ్బులు డ్రా చేయడానికి ప్రయత్నిస్తూ ఉంటారని బ్యాంకులు చెబుతున్నాయి. ఒకటికి రెండు సార్లు ఇలా డ్రా చేయడానికి ప్రయత్నిస్తుంటారని, ఇష్టానుసారం డెబిట్ కార్డులను వాడేస్తున్నారని పేర్కొంటున్నాయి. అయితే ప్రస్తుత సిస్టమ్‌లో యాంటీ-డిజిటల్ ఎక్కువగా ఉందని, ఎక్కువ సేవింగ్స్ లేనివారికి ఇది అనవసరమైన రిస్క్ అని ఐఐటీ బొంబై ప్రొఫెసర్ అన్నారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com